
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 22, ఫిబ్రవరి 2025 16 పేజీలు






# సీఎం పర్యటనకు ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు

భువనగిరి ,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: ఈ నెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి యాదాద్రి భువనగిరి జిల్లాలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారి బంగారు విమాన గోపురం మహా కుంబాభిషేకం సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమానికి వస్తున్న సందర్భంగా

2 లో..



# ఇక వరుస.. పరీక్షలు

పుస్తకాలతో కుస్తీ పడుతున్న విద్యార్థులు
ఒకవైపు వార్షిక మరోవైపు ప్రవేశ పరీక్షలు
పరీక్షల షెడ్యూల్ విడుదల చేసిన అధికారులు
పరీక్షల నిర్వహణలో నిమగ్నమైన అధికారులు

2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

పరీక్షల సీజన్ ప్రారంభమైంది. ముందుగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఆ తర్వాత పదవ తరగతి వార్షిక పరీక్షలు మొదలుకానున్నాయి. వీటితోపాటు పలు కోర్సుల్లో ప్రవేశానికి గాను ప్రవేశ పరీక్షలు కూడా నిర్వహించేందుకు ఆయా శాఖల అధికారులు కార్యాచరణ రూపొందించి పరీక్షల నిర్వహణలో నిమగ్నమయ్యారు. అనుకున్న సమయంలో పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. జాప్యం జరిగితే విద్యా సంవత్సరం ఆలస్యంగా ప్రారంభం కావాల్సి వస్తుంది. నేపథ్యంలోనే అధికారులు నిర్ణయించిన సమయంలో పరీక్షల నిర్వహణకు చర్యలు చేపట్టారు. ఎక్కడ కూడా పొరపాట్లు చోటు చేసుకోకుండా విద్యార్థుల నుండి తల్లిదండ్రుల నుండి విమర్శలు రాకుండా ఉండేందుకు పక్కా కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. ఇక వరుస పరీక్షలు ప్రారంభం కానున్న విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు.

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు పూర్తయ్యాయి. మార్చి 5 నుండి థియరీ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు అధికారులు పరీక్షల నిర్వహణలో నిమగ్నమయ్యారు. చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ పేపర్ కస్టోడియన్స్ ఇన్విజిలేటర్స్ నియామకము పూర్తి చేశారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించే పనిలో ఉన్నారు. ఈ విద్యా సంవత్సరం సిలబస్లు కూడా అనుకున్న సమయంలో పూర్తిచేసి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయగా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్నారు. అదేవిధంగా మార్చి 21 నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతాయి. సిలబస్ పూర్తి చేసి డివిజన్

# చారిత్రాత్మక శైవ క్షేత్రం సోమప్ప దేవాలయం

మహాశివరాత్రి మహోత్సవాలకు ముస్తాబైన సోమప్ప ఆలయం
ఈనెల 24 నుండి 26 వరకు శివరాత్రి ఉత్సవాలు

నేరేడుచర్ల, ప్రభాతవార్త : కాకతీయుల,రెడ్డిరాజులచే పూజలందుకున్న చారిత్రాత్మక ప్రముఖ శైవక్షేత్రం నేరేడుచర్ల మండలంలోని సోమప్ప సోమేశ్వర దేవాలయం ఈనెల 24నుండి26 వరకు నిర్వహించే మహాశివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయాన్ని ముస్తాబు చేశారు.మండలంలోని సోమవరం గ్రామపంచాయితీ పరిధిలోని సోమప్పదేవాలయం మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా సాంప్రదాయసిద్ధంగా నిర్వహించడానికి ఆలయకమిటి ఏర్పాట్లు పూర్తిచేశారు.





2 లో..



# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

## ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త ఫిబ్రవరి 21

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ శుక్రవారం నిర్వహించారు. వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ను కోరగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు




2వ పేజీలో..

సంబంధించి నియోజకవర్గ వ్యాప్తంగా 200 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, నల్గొండ జిల్లాకు సంబంధించి 37 ఉన్నాయని ,ఇందుకుగాను 50 మంది ప్రిసైడింగ్ అధికారులను ,50 మంది పోలింగ్ అధికారులను నియమించడమే కాకుండా, వారికి

# ఇక వరుస పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి..)

చేస్తున్నారు. ప్రీ ఫైనల్ పరీక్షలతోపాటు రోజువారీగా పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ విద్యార్థులు, పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సమాయత్తమవుతున్నారు. తీవ్ర ఒత్తిడి లో ఉన్న విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని, విశ్వాసాన్ని నింపుతున్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ధైర్యం చెబుతూ పరీక్షలు రాయాలని సూచిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 నుంచి 25 లక్షల మంది విద్యార్థులు వివిధ రకాల పరీక్షల పోరుకు సిద్ధమయ్యారు. మార్చి 5 నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతాయి. జూన్ 15న నీట్, పీజీతో పరీక్షల సీజన్ ముగియనుంది. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులంతా పరీక్షలపై దృష్టి సారించారు. భవిష్యత్తును నిర్ణయించే పరీక్షలు కావడంతో ఏమాత్రం ఆత్మవిశ్వాసం తగ్గకుండా పరీక్షలకు హాజరయ్యేందుకు సిద్ధమవుతున్నారు. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు ముఖ్యమైన ప్రవేశ పరీక్ష ఈ ఏపీ సెట్ ఇంజనీరింగ్ అగ్రికల్చర్ ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి ఈ పరీక్ష ప్రధానమైనది. ఐఐటి జాతీయ ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు సాధించాలంటే జేఈఈ పరీక్ష రాయాలి. తొలి విడత సెషన్ ఇప్పటికే పూర్తయింది. రెండో విడత ఏప్రిల్ ఒకటి నుంచి 8 వరకు జరుగుతుంది. ఐఐటీలో ప్రవేశానికి నిర్వహించే జేఈఈ అడ్వాన్స్డ్ మే 18న జరుగుతుంది. డిగ్రీ పీజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశానికి పరీక్షలు వరుసగా ఉన్నాయి. ఐసెట్ జూన్ 8, 9 తేదీల్లో జరగనున్నాయి. పీజీ ఈసెట్ జూన్ 16 నుంచి 19 వరకు జరుగుతాయి. హెడ్సెట్ జూన్ 1న జరుగుతుంది. లా సెట్ ప్రవేశ పరీక్ష జూన్ 6న జరుగుతుంది. పీఈసెట్ జూన్ 11 నుంచి 14 వరకు నీట్ యూజీ మే 4న నీట్ పీజీ జూన్ 15న జరుగుతుంది. ఆయా పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవుతున్నారు. నా కోర్సుల్లో ప్రవేశించాలంటే వ్రాత పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించితే తప్ప కోర్సుల్లో అడ్మిషన్ దొరకదు. ఈ క్రమంలోనే విద్యార్థులు అహర్నిశలు పుస్తకాలతో కుస్తీ పడుతూ శ్రమిస్తున్నారు. ప్రశ్నాపత్రాల తయారీ, కేంద్రాల పరిధిలో పోలీస్ స్టేషన్లకు ప్రశ్నపత్రాలు బండిల్స్ తరలింపు, పరీక్షల నిర్వహణ ఆ తర్వాత మూల్యాంకనము అనుకున్న సమయంలో ఫలితాల ప్రకటన వెంటనే అడ్మిషన్స్ ప్రక్రియ ప్రారంభం తదితర పనులలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఆయా పరీక్షలు నిర్వహించటం ఫలితాలను ప్రకటించడం అడ్మిషన్స్ ఇవ్వడం పెద్ద ప్రహసం. ఈ క్రమంలోనే అధికారులు ఎవరి పరిధిలో వారు పనులు చేస్తూ ముందుకు సాగుతున్నారు. పరీక్షల నిర్వహణలో ఏమాత్రం లోపాలు జరిగినా చట్టపరంగా చర్యలు తీసుకుంటారు. ఈ నేపథ్యంలో అధికారులు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించి మెరిట్ విద్యార్థులకు ప్రయోజనం కలిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. మూల్యాంకనం విషయంలో కూడా అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలి. లేని పక్షంలో మెరిట్ విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉంది. ఎంతో కాలం కష్టపడి అహర్నిశలు చదివిన విద్యార్థులు నష్టపోకుండా ఉండాలంటే పకడ్బందీగా పరీక్షలు నిర్వహించక తప్పదు. ఈ క్రమంలోనే అధికారులు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం పరీక్షల నిర్వహణపై ఫోకస్ పెట్టారు. పరీక్షల నిర్వహణలో ప్రధానమైన భూమిక విద్యాశాఖ వహించగా పోలీస్ రెవెన్యూ రవాణా వైద్య శాఖల అధికారులు కూడా సహకరించాల్సి ఉంటుంది. ప్రతి సంవత్సరం ఈ తంతు కొనసాగుతూనే ఉంది. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు సమర్థవంతంగా పరీక్షల నిర్వహణపై ఆధారపడి ఉన్నందున అధికారులు అత్యంత జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



## యాదగిరీషుని సన్నిధిలో ఘనంగా కొనసాగుతున్న మహాకుంభాభిషేక సంప్రోక్షణ పనులు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో శ్రీస్వామి వారి సువర్ణ దివ్యవిమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో శుక్రవారం శ్రీస్వా మి వారి సన్నిధిలో నిత్యారాధనల అనంతరం శ్రీస్వామి వారి సువర్ణ దివ్యవిమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవాలలో భాగంగా తిరువీధి సేవ, చతుస్థానార్చన, విమాన దిగ్దేవతా విశేష హోమ ములు, పంచ వింశతి కలశ స్నపనం, మూలమంత్ర మూర్తి మంత్ర హవనము, నిత్య పూర్ణాహుతి, నివేదన, నీరాజన మంత్రపుష్పము, శాత్తు మర్రై, తీర్థప్రసాద గోష్టికార్యక్రమాలను శ్రీపాంచరాత్రాగమ శాస్త్రాను సారంగా శ్రీశ్రీశ్రీ వానమామలై మఠం 31వ మధుర కవి రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణల ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చక బృందం, వేదపండితులు, పారాయణీకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంకాలం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీస్వామి వారి సువర్ణ దివ్య విమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవములలో భాగంగా సాయంత్రం 6 గంటలకు శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణం, ద్వారాది కుంభార్చన, చతుస్థా నార్చనలు, మూర్తి మంత్ర హోమములు, ధాన్యాధివాసము, నిత్య పూర్ణా హుతి, నివేదన, తీర్థ ప్రసాద గోష్టి, తిరువీధి సేవ, ఆలయంలోకి వేంచేయుట మొదలగు శ్రీపాంచరాత్రాగమ శాస్త్రానుసారంగా వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా పలువురు కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## చారిత్రాత్మక శైవ క్షేత్రం సోమప్ప దేవాలయం

(మొదటి పేజీ తరువాయి..)

ఆలయఅభివృద్ధి కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, వైస్‌చైర్మన్ లోడంగి లక్ష్మయ్య,డైరెక్టర్లు పెండెం సైదులు, మాలోతు బాలామణి, పగిడిమర్రి సోములు, ఆలయ ప్రధానఅర్చకులు ఇరువంటి శ్రీనివాసశాస్త్రి ల ఆధ్వర్యంలో మూడురోజుల పాటు ఉత్సవాలు జరపడానికి సిద్ధం చేశారు. నేరేడుచర్ల ,మిర్యాలగూడ దాతల సహకారం, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల చేయూతతో ఆలయానికి, ప్రహరీగోడకు, ద్వారాలకు, మంటపానికి రంగులు వేశారు. ఆలయ పరిసర ప్రాంతం మొత్తం శుభ్రం చేశారు. సమీపంలో ఉన్న మూసీ నదిలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. భక్తులు ఎండవేడిమి తట్టుకోవడానికి షామియానాలు వేశారు. ఇటీవల తహసీల్దార్ సురగి సైదులు శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్యఆరోగ్యశాఖ, పంచాయితీరాజ్ శాఖ. ఎక్సైజ్, ట్రాన్స్ కో తదితర శాఖలు ప్రత్యేక శిబిరాలు ఏర్పాట్లు చేస్తున్నారు. నేరేడుచర్ల ఎస్ఐ రవీంద్రనాయక్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా బందోబస్తుకు ఏర్పాట్లు చేశారు.

### పూజల వివరాలిలా.....

మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈనెల 24న సుప్రభాతం,పూర్వక ం్ర దా బి. షే కం, తీ ర్థ ప్ర సా ద వినియోగం,ధ్వజారోహణ,రుద్రహోమం,25న సుప్రభాతం,మహాన్యాసపూర్వకరుద్రాభిషేకం, ్ ష్ ్ర ్ ్ లి ం గా ం్ ్ప ్ ్, నవగ్రహహోమం,రుద్రహోమం,మహానైవేద్యం,నీ రాజనం మంత్రపుష్పం,ఈనెల 26న మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 1 :00 గంటకు సుప్రభాతం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము,సాయంత్రం 6:00 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు,రాత్రి 11 :30 గంటలకు శ్రీ భృగుమాలిక సోమేశ్వరస్వామి వారి దివ్య కళ్యాణమహోత్సవం నిర్వహించడానికి సర్వం సిద్ధం చేశారు.

### సోమప్ప ఆలయచరిత్ర......

సోమప్ప దేవాలయంలో ఉన్న ఈ స్వామికి భృగుమాలిక సోమేశ్వరుడు అనే పేరు కూడా ఉంది. పూర్వీకుల కథనం ప్రకారం భృగుడు అంటే శుక్రాచార్యుడు, మూడు లోకాలలో ఋషులు సమావేశమై బ్రహ్మ,విష్ణు,శివుడులలో ఎవరు గొప్ప అని చర్చించుకొని ఋషులందరు కలిసి నిర్ణయించే అధికారం శుక్రాచార్యులకు అప్పగించారు. శుక్రాచార్యులు బ్రహ్మ, శంకరుడిని పరీక్షించడానికి వెళ్లగా ఆయనను గమనించలేదు. దీంతో ఆగ్రహించిన శుక్రాచార్యుడు బ్రహ్మను పూజలకు నోచకోదని శంకరుడిని శివలింగం గా పూజలు జరుపుకుంటారని శపించాడు. విష్ణువు దగ్గరకు వెళ్లగా విష్ణువు శుక్రాచార్యుడిని గమనించినప్పటికీ గమనించనట్లు నటించగా లక్ష్మీదేవి ఆయన వక్షస్థలం మీద ఉండగా శుక్రాచార్యుడు ఆయనను వక్షస్థలంపై తన్నినట్లు పురాణాలు చెప్తున్నాయి. అపుడు విష్ణువు శుక్రాచార్యుడు వద్దకు వచ్చి తనను తాకిన పాదాలు ఎంతనొప్పి పుట్టాయోనని పాదాలు ఒత్తుతూ పాదానికి ఉన్న మూడవకన్నును నొక్కగా శుక్రాచార్యుడిలో ఉన్న అహం తొలిగిపోయి తాను శపించి చేసిన తప్పులను గమనించి జపమాలతో లోకసంచారం చేస్తుండగా జపమాల జారి నేలపై పడింది. జపమాలను ఆకర్షించిన భూమిని అత్యంత పవిత్ర స్థలంగా భావించి తనకు ఇష్టదైవమైన శివుడిని లింగ రూపంలో ప్రతిష్టింపజేశారని అందుకే ఈ స్వామి కి భృగుమాలిక సోమేశ్వరుడు అనే పేరు వచ్చిందని పూర్వీకులు చెపుతారు.

ఈ దేవాలయానికి మరో ప్రత్యేకత ఉంది. శివుని ఆరాధన రూపమైన లింగాలు ఈ ఆలయంలో మూడు ఉన్నాయి.అవి గర్భగుడికి ఎదురుగా ఉన్నాయి. ఆరుబయట ఒక లింగం ఉంది. భృగుమహర్షి ఇక్కడ శివరూపాన్ని ప్రతిష్టించడం కోసం కాశీ నుండి పవిత్ర లింగాన్ని తెప్పించాలని అక్కడకు మనుషులను పంపాడు. ప్రతిష్ట సమయానికి కాశీ నుండి రావలసిన శివలింగం అందకపోవడం, ముహూర్తకాలం దాటడం ఇష్టం లేని మహర్షి వంటకాలలో బ్రాహ్మణ సంతర్పణ కోసం వినియోగించే గోధుమ పిండిని లింగరూపంలో గర్భగుడిలో ప్రతిష్టించడం వలన ఈ శివలింగం తెల్లగా ఉందని చెపుతారు. ఇంతలో కాశీ నుండి శివలింగం రావడం, దీనిని గర్భగుడికి ఎదురుగా ప్రతిష్టించారని పురాణాలు చెపుతున్నాయి. గతంలో మహాశివరాత్రి ఉత్సవాలు పరిసర ప్రాంతాల్లో ఎక్కడ జరగని విధంగా ఈ ఆలయం లో సుమారు నెలరోజుల పాటు జరిగేవని చెబుతుంటారు, సోమప్పలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు నేరేడుచర్ల మండలం నుండే కాకుండా పెన్ పహాడ్, పాలకీడు, గరిడేపల్లి, మిర్యాలగూడ పరిసర ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు పాల్గొని దుర్గుమాలిక సోమేశ్వర స్వామినిదర్శించుకుంటారు.

## సీఎం పర్యటనకు ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు.శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాలులో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పోలీస్, రెవెన్యూ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, దేవాదయ శాఖ,ఆర్ అండ్ బి, ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఎక్సైజ్, మత్స్య శాఖ, వైద్య శాఖ, మిషన్ భగీరథ, ట్రాన్స్ కో, డిపిఆర్ఓ,సివిల్ సప్లై, వ్యవసాయ శాఖ, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు, శాంతి భద్రతలు, పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను, అగ్నిమాపక పరికరాలను, సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను, రోడ్ల మరమ్మత్తుల పనులను ఆర్.అండ్.బి, అధికారులను, శానిటేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా పంచాయితీ శాఖ, ఈ ఏర్పాట్లన్నీ ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, భువనగిరి ఆర్డీఓ కృష్ణ రెడ్డి,సీఈఓ శోభారాణి, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, డిఆర్డిఏ నాగిరెడ్డి, ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్ ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి..)

శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేశామని తెలిపారు.వ్ 22 వేల 439 ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులకు గాను, 3358 వరకు పంపిణీ చేయడం జరిగిందని, ఈనెల 25 లోపు తక్కినవి పంపిణీ చేస్తామని, నల్గొండ జిల్లాకు సంబంధించి 4182 ఓటర్ స్లిప్పులకు గాను ,ఇప్పటివరకు 501 పంపిణీ చేసినట్లు ఆమె వెల్లడించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికలకు జంబో బ్యాలెట్ బాక్సులు వినియోగిస్తున్నామని, నియోజకవర్గ పరిధిలో అన్ని జిల్లాలలో సరిపడే విధంగా జంబో బాక్సులు ఉన్నాయని , సిద్దిపేట జిల్లాకు మాత్రం జనగామ నుండి తీసుకుంటున్నారని తెలిపారు. 28 వేల బ్యాలెట్ పేపర్లను ఈ ఎన్నికలలో వినియోగించడం జరుగుతున్నదని, వీటన్నింటినీ ఇదివరకే పరిశీలించడం జరిగిందని, శనివారం అన్ని జిల్లాలకు వీటిని పంపిస్తున్నట్లు తెలియజేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఇతర నియమ, నిబంధనలను ఎప్పటికప్పుడు పోటీలో ఉన్న అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు ,వారి ఏజెంట్లకు తెలియజేస్తున్నామని ఆమె వివరించారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటుకు గాను బిఎస్ఎన్ఎల్ కు వర్క్ ఆర్డర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. నల్గొండ పట్టణం సమీపంలోని ఆర్జాలబావి గోదాము వద్ద ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఎమ్మెల్సీ ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రత్యక్షంగా అర్జాలబావి గోదాం సందర్శించి ఆమోదం తెలిపారని చెప్పారు. అలాగే 50 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని, వారికి శిక్షణ కార్యక్రమాన్ని కూడా పూర్తి చేయడం జరిగిందని వెల్లడించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 37 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 5 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు గుర్తించడం జరిగిందని, 13 రూట్లను ఏర్పాటు చేశామని, అలాగే ఇందుకు సంబంధించి 15 స్ట్రైకింగ్ ఫోర్సు , 3 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 29 ఫ్లయింగ్ స్క్వాడ్స్ ,41 ఎం సి సి బృందాలను నియమించామని, మొత్తం ఎన్నికలలో 518 మంది పోలీసుల సేవలను తీసుకుం టున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఆయన వివరించారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వివిధ అంశాలపై ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ , వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అదనపు రిటర్నింగ్ అధికారి జె. శ్రీనివాస్ హాజరయ్యారు.

# కిన్నెర హరికృష్ణకు అవినీతి మరక అంటించేందుకు కుట్రలు

*దేవరకొండ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*

చందంపేట మండలంలో పలు గ్రామాలలో పల్లె ప్రకృతి వనం, బృహత్ వనంలో భాగంగా మొక్కలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేందుకు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చిన నిధులపై యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ కు అవినీతి మరక అంటించేందుకు, మండలంలో రాజకీయంగా ఎదుగుదలను ఓర్వలేక కొంతమంది కాంగ్రెస్ పార్టీలో ఉన్న అసమ్మతి నేతలు ఎన్ని కుట్రలు ప పన్నినా సాధ్యం కాదని వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తేల్చి చెప్పారు. అవినీతి జరిగిందంటూ ఆయనపై వస్తున్నా వార్తలపై స్పందించి శుక్రవారం పట్టణంలో స్థానిక ఐబిలో వారు విలేకరులతో మాట్లాడారు. సర్పంచులు పదవి కాలంలో ఉన్నప్పుడు పనిచేసిన బిల్లులను గత ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో కాలక్రమేనా సర్పంచుల పదవి కాలం పూర్తయింది. ఆ తర్వాత కొత్తగా ఎన్నికైన పాలకవర్గం అట్టి బిల్లులు గ్రామపంచాయతీ ఖాతాలో జమ అయితే తమకు ఇవ్వరని భావించిన మాజీ సర్పంచులు చట్టపరంగానే ఎంబి రికార్డులు ఉన్నందున కిన్నెర ట్రేడర్స్ ద్వారా బిల్లులు చెల్లించాలని అక్కడ ఉన్న స్థానిక



ఎంపీడీవోకు రాత పూర్వకంగా విన్నవించుకోవడంతో ఎంపీడీవో జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ కు వివరించగా కిన్నెర ట్రేడర్స్ ద్వారా బిల్లులు తీసుకునే అవకాశం కల్పించారని. నిధులు పక్కకు పోలేదని. అవినీతి జరగలేదని అవాస్తవమని స్పష్టం చేశారు. ఈ పల్లె పకృతి వనం, బృహత్ వనం లో అవినీతి అంటూ కొందరు అగ్ర కులాల నాయకులు దళిత నాయకుడైన హరికృష్ణపై బురద జల్లెందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. పల్లె ప్రకృతి వనంలో భాగంగా ఉపాధి హామీ లో అవినీతి అంటూ వస్తున్న వార్తలు అవాస్తవమని రాజకీయ కక్షతోనే బదనాం చేయడం తప్ప మరొకటి లేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి వాస్తవాలపై ఎందుకు ప్రచారం చేయడం లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మాజీ సర్పంచులు కిన్నెర ట్రేడర్స్ ద్వారా సహాయం చేయాలని వేడుకుంటే హరికృష్ణ అవకాశం కల్పించారని దీని వాస్తవంగా ప్రచారం చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా ఉన్న కొందరు ప్రతిపక్ష పార్టీలతో చేతులు కలిపి ఎమ్మెల్యే బాలునాయకును, కిన్నెర హరికృష్ణ ను ప్రజల్లో వ్యతిరేకతను పెంచి బదనాం చేయాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నేనావత్ మోతిలాల్ , నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దుబ్బ చరణ్ , ఉపాధ్యక్షులు షేక్ రహీం, దేవరకొండ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముక్కు రోజు రాజు, కొండ మల్లేపల్లి అధ్యక్షులు కేతావత్ మంగ్యా నాయక్, చందంపేట అధ్యక్షులు రామావత్ సాయి రాథోడ్, చింతపల్లి మండల అధ్యక్షులు మునుకుంట్ల శేఖర్ గౌడ్, పీఏపల్లి మండల అధ్యక్షులు కేతావత్ రమేష్, పట్టణ అధ్యక్షులు కొండ్రపల్లి సుజిత్ యాదవ్ తదితరులు ఉన్నారు,

# వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ఇద్దరు మృతి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*





చౌటుప్పల్ మండలంలోని రెండు వేరు వేరు ప్రాంతాలలో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదాలలో ఒక మహిళతో పాటు మరో వ్యక్తి మరణించారు. చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొయ్యలగూడెం గ్రామానికి చెందిన కొయ్యడ సత్యనారాయణ అతని భార్య కొయ్యడ నందిని (40) లు హైదరాబాదులోని నాగోల్ బండ్లగూడ ప్రాంతంలో బ్యూటీ పార్లర్ నడిపిస్తూ శుక్రవారం ఉదయం వలిగొండ మండలంలోని గొల్లపెల్లి గ్రామంలో ఉన్న తమ చెల్లెలు ఇంటికి హీరో హోండా సిబిజెడ్ మోటార్ సైకిల్ పై వెళ్లి తిరిగి సాయంత్రం 4.30 గంటలకు బయలుదేరి హైదరాబాదుకు వెళ్లేందుకు చౌటుప్పల్ పట్టణం లోని వలిగొండ క్రాస్ రోడ్డు వద్దకు వచ్చి జాతీయ రహదారిపై హైదారాబాద్ వైపుకు మల్లుతుండగా విజయవాడ వైపు నుండి అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చిన మహారాష్ట్ర కు చెందిన కంటైనర్ లారీ డ్రైవర్ వారి బైక్ ను వెనుక నుండి ఢీ కొట్టగా బైక్ అదుపు తప్పి కింద పడిపోగా కొయ్యడ నందిని కి తీవ్రగాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందగా సత్యనారాయణ గాయపడ్డాడు. అమృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా పెన్పాడు మండలం నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన అందిమల్ల సతీష్ (19) చౌటుప్పల్ మండలంలోని తూప్రాన్ పేట గ్రామంనకు వచ్చి రోజువారి కూలి పనులు చేస్తూ రోజు మాదిరిగానే ఈనెల 17వ తేదీన ఉదయం పనులకు వెళ్లి 18వ తేదీన తెల్లవారుజామున కొత్తగూడెం నుంచి చౌటుప్పల్ మండలంలోని తూప్రాంపేట గ్రామ శివారున నడుచుకుంటూ వస్తుండగా రోడ్డు దాటే క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడం వల్ల నడుముకు, కుడి కాలుకు బలమైన రక్త గాయంలు,ముఖం మరియు శరీర భాగాల్లో రాకుడు గాయాలు అవ్వడంతో అటుగా వెళుతున్న వ్యక్తులు గుర్తించి కుటుంబ సభ్యులకు తెలియజేసి, 108 ద్వారా హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి 9 గంటలకు మృతి చెందాడని, రెండు కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు.

# కంటైనర్ ఢీకొని వ్యక్తి మృతి..

నిలిచిన వాహనాలను ఢీ..మరొకరికి స్వల్ప గాయాలు





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** కంటైనర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడ్ వద్ద అద్దంకి-నార్కట్‌పల్లి హైవేపై శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక శరణ్య గ్రీన్‌హోమ్స్‌లో నివాసముంటున్న పెట్నుకోటి భరతయ్య(83) స్కూటిపై నందిపాడ్ క్రాస్ రోడ్డును దాటుతున్న క్రమంలో ..గుంటూరునుండి హైద్రాబాద్‌కు వెళ్తున్న కంటైనర్ స్కూటీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భరతయ్య అక్కడికక్కడే మృతి చెందాడుఅదే వేగంతో కంటైనర్ అటోను, టీస్టాల్ వద్ద నిలిపిన రెండు డిసిఎం వాహనాలను ఢీకొట్టింది. అటో డ్రైవర్ ధనుంజయ స్వల్పంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు 108 సాయంతో చికిత్స నిమిత్తం మిర్యాల గూడ ఏరియా అసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంబాబు తెలిపారు.

# ఇంటి తాళం పగలగొట్టి...

## మూడున్నర తులాల బంగారం అపహరణ

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



ఇంటికి తాళం వేసి విధులకు వెళ్లిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఇంట్లో పట్టపగలే చోరి జరిగిన ఘటన మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం (రాజా స్మైన్ విల్లాస్ వెనుకభాగం) ఏరియాలో చోటు చేసుకుంది. బాధితులు, స్థానికులు, పోలీసులు వివరాలు ఇలా ఉన్నాయి. సీతారాం పురంకు చెందిన రషీదాబేగం..వేములపల్లిమండలం శెట్టిపాలెంలో ఉపాధ్యాయు రాలుగా పనిచేస్తోంది. ఈ క్రమంలో ఇంటికి తాళం వేసి విధులకు వెళ్లింది.తిరిగి ఐదు గంటలకు ఇంటికి రాగా ప్రధాన తలుపుతాళం పగలగొట్టి ఉండడం..వెనుక నుండి డోరు తెరిచి ఉండడంతో..ఇంట్లోకి వెళ్లి బీరువాను పరిశీలించింది. అయితే బీరువాలో ఉన్న మూడున్నర తులాల బంగారు అభరణాలుఅపహరణకు గురైనట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదుతో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ రాంబాబుతో పాటు క్లూస్‌టీమ్ బృందం అధారాలు సేకరించి.. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సిఐనాగార్జున తెలిపారు.



# నేరాలు-దారుణాలు

# ఇంటి డాబాపై నుంచి పడి యువకుడి మృతి

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



ఇంటి డాబాపై నుంచి పడి ఒక యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. హుజూర్‌నగర్ ఎస్ఐ జి.ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం హైద్రాబాద్‌లోని ఫిల్మ్ ఇండస్ట్రీలో కెమెరామెన్‌గా పని చేస్తూ వనస్థలిపురం నందుగల చిత్రసీమ కాలనీలో ఉండే తుమ్మలపల్లి సాయిరాం గురువారం సే హితుడైన నవీన్‌తో కలిసి మిర్యాలగూడ పట్టణంలో ఉండే మామ నాగరాజుతో మాటా ్లడి కొడుకు శ్రేయస్‌ను చూసి తిరిగి హుజూర్‌నగర్ పట్టణంలో సాయి ప్రభాత్ కాలనీలోఉండే బావ ఓరుగంటి శ్రీను ఇంటికి రావడం జరిగిందన్నారు. ఈ క్రమంలో రాత్రివేళ డాబా మీద స్నేహితునితో కూర్చుని మద్యం తాగుతున్న సమయంలో ప్రమాదవశాత్తు డాబాపై నుంచి జారిపడి తలకు బలమైన గాయాలు కావడంతో చనిపోయినట్లు స్నేహితుడు నవీన్, బావ ఓరుగంటి శ్రీనులు తెలిపారని మృతుని తల్లి తుమ్మలపల్లి పద్మావతి తమకు తెలియజేసినట్లు పేర్కొంటూ అలాగే కొడుకు మరణం పట్ల అనుమానం ఉందని, పూర్తి స్థాయిలో విచారణ చేయాలని ఆమె కోరినట్లు ఎస్ఐ తెలి పారు. ఈ విషయంలో కేసు నమోదు చేసుకొని దరా ్యప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# నర్సయ్యగూడెంలో పట్ట పగలు చోరీ

*......7.5 తులాల బంగారు నగలు చోరి*

*......6.50 లక్షల విలువ గల సొత్తు అపహరణ*

**నేరేడుచర్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపాలిటీ లోని 5వ వార్డు నర్సయ్యగూడెంలో శుక్రవారం మధ్యాహ్నం పట్టపగలు సుమారు 12 గంటల సమయంలో పేరం వెంకన్న ఇంట్లో దొంగలు పడి 7.5 తులాల బంగారం ఆభరణాలు దొంగలించినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ తెలిపారు. ఎస్ ఐ వివరాల ప్రకారం పేరం వెంకన్న, అతని భార్య లింగమ్మలు కూలికి వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇద్దరు పల్సర్ మోటార్ సైకిల్ పై వచ్చి దొంగతనానికి పాల్ప డినట్లు తెలిపారు. 2.5 తులాల పుస్తెల తాడు, ఒక తులం దిద్దులు 2 జతలు, 1.5 తులాల ఉంగరాలు మూడు, ఒక తులం మాటీలు 2 జతలు, 1.5 తులాల మూడు ఉంగరాలు పోయాయని, మొత్తం 7.5 తులాల బంగారు ఆభరణాలు సుమారు 6.5 లక్షల విలువగల సొత్తు అపహరణకు గురైనట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, క్లూస్ టీమ్ ని పిలిపించి వేలిముద్రలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గుడుగుంట్ల పాలెం, కల్మట తండా గ్రామాలలో పట్ట పగలు చోరీ.

**3 తులాల బంగారు నగలు, 12 తులాల వెండి, 60 వేల రూపాయల నగదు అపహరణ.**

**పాలక వీడు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** పాలకవీడు మండలంలోని గుడుగుంట్ల పాలెం, కల్మట తండా గ్రామాలలో శుక్రవారం మధ్యాహ్నం పట్టపగలు సుమారు 2 గంటల సమయంలో గుండ్ర శ్రీనివాసరెడ్డి ఇంట్లో దొంగలు పడి 1 తులం బంగారం,12 తులాల వెండి ఆభరణాలు, బాణావత్ సైదా ఇంట్లో రెండు తులాల బంగారం 60,000 నగదు దొంగలించినట్లు పాలకవీడు ఎస్ఐ లక్ష్మీ నరసయ్య తెలిపారు. ఎస్ ఐ వివరాల ప్రకారం సదరు బాధితుల ఇళ్లలో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇద్దరు పల్సర్ మోటార్ సైకిల్ పై వచ్చి దొంగతనానికి పాల్ప డినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, క్లూస్ టీమ్ ని పిలిపించి వేలిముద్రలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అప్పన్నపేట గడ్డిపల్లిలో దొంగతనం

రెండు గ్రామాల్లోని మూడు ఇండ్లలో చోరీ

*గరిడేపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*

మండలంలోని అప్పన్నపేట గడ్డిపల్లి గ్రామాల్లో శుక్రవారం మధ్యాహ్నం దొంగతనం జరిగింది. ఈ రెండు గ్రామాల్లో కొద్ది సమయం వ్యవధిలోనే చోరీ జరగడం విశేషం. స్థానికులు అందించిన సమాచారం మేరకు పల్సర్ బైక్ పై ఇద్దరు వ్యక్తులు వచ్చి ఈ దొంగతనానికి పాల్పడ్డట్టు తెలిసింది. అప్పన్నపేట గ్రామంలో సోమ గాని లక్ష్మి ఇంటి వెనకనుంచి లోపలికి వెళ్లి బీరువా పగలగొట్టి 17 గ్రాముల బంగారం, 10 తులాల వెండి పట్టీలు, 50 వేల రూపాయలు నగదును దొంగతనం చేశారు. గడ్డిపల్లి గ్రామంలో కర్ణం నగేష్ ఇంట్లో రెండున్నర తులాల బంగారం, ఇదే గ్రామానికి చెందిన కోన వేణు ఇంటిలో 36వేల రూపాయల నగదును దొంగతనం చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్సై చలిగంటి నరేష్ తెలిపారు.

# మాతృభాష ద్వారానే పరభాషలు నేర్చుకోవడం సులభం

కోదాడ, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త):
విషయ సమాచారం అవగాహన అర్థం చేసుకోవడం ఇంటి భాష ద్వారానే సులభం. సాహిత్య సాంస్కృతిక వారసత్వ అభివృద్ధి మాతృభాష ద్వారానే జరుగుతుందనీ ఎంఈఓ సలీం పేర్కొన్నారు .శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. పరభాష ఆంగ్లం వ్యామోహంలో తెలుగు మీడియం విద్యార్థులకు తెలుగు లో చదవడం, రాయడం రాకపోవడం శోచనీయమని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ తెలిపారు. రెండు రాష్ట్రాలలోని మాతృ భాష తెలుగు భాష కమ్మదనాన్ని, తీయదనాన్ని, గొప్పదనాన్ని, దేశంలో ప్రాంతీయ భాషా ఉద్యమాలు, భాషా ప్రాతిపదికన ఏర్పడిన రాష్ట్రాల తీరును పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ఎం. వీర బ్రహ్మాచారి, ఎం.చిన్నప్ప, ఎం. జానకిరామ్ లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నాటిక, జానపద నృత్యాలు, దేశభక్తి గేయాలు, కవితలు, పాటలు, పద్యాలు ఉపాధ్యాయులు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. అంతర్జాతీయ మాతృభాషా



దినోత్సవం సందర్భంగా తెలుగు డిపార్ట్మెంట్ ఉపాధ్యాయులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ తెలుగు ప్రధాన ఉపాధ్యాయులు ఎం.వీర బ్రహ్మాచారిని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఈ .శ్రీనివాస్ రెడ్డి వి. మీనాక్షి, ఎల్.దేవరాజు, బ్రహ్మానందం, కె. రామకృష్ణ బడుగుల సైదులు , ఎండి.ముక్తార్, రాణి , సునీల, సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.




# బేతవోలు లో వైభవంగా కనకదుర్గమ్మ జాతర

చిలుకూరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మండలంలోని బేతవోలు గ్రామంలో శుక్రవారం కనకదుర్గమ్మ జాతర వైభవంగా జరిగింది ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు వివిధ పార్టీల నాయకులు ప్రభ బండ్లను ఎవరికి వారు స్వచ్ఛందంగా ట్రాక్టర్ల పై కట్టుకొని దేవాలయం వద్దకు వచ్చి పూజలు నిర్వహించుకున్నారు ఉపాధ్యాయుల ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రతి సంవత్సరం మాదిరిగా నిర్వహించే వివిధ సంస్కృతి కార్యక్రమాలు డీజే కార్యక్రమాలు పోలీసులు నిలిపివేశారు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు అర్చకులు లక్ష్మప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోదాడ రూరల్ సిఐ రంజిత రెడ్డి చిలుకూరు ఎస్సై రాంబాబు పోలీసుల తమ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు బంధువుల రాకతో బేతవోలు గ్రామం కోలాహలంగా మారింది ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ నిర్వాహకులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అగ్గి తెగులుతో ఆందోళన

నడిగూడెం, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త):



వరి పైర్లకు అగ్గి తెగులు సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో సాగుచేసిన వరి పైర్లు అగ్గి తెగుళ్ళ బారిన పడ్డాయి. వాతావరణం లో మార్పు కారణంగా తెగులు సోకినట్లు అధికారులు గుర్తించి క్షేత్ర పర్యటన చేపట్టి నివారణ చర్యలు సూచిస్తున్నారు. మండలంలో ఆయకట్టు ఆయకట్టు లేని గ్రామాలలో అదునులో ఈ యాసంగి సీజన్లో వరి సాగు చేశారు. రాత్రి వేళల్లో వాతావరణం చల్లగా ఉండటం ఉదయం మంచు కురవడం ఆ తర్వాత ఉష్ణోగ్రతలు పెరగడంతో పైర్లకు అగ్గి తెగులు సోకింది. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు రైతులు తెగులు నివారణకు మందులు పిచికారి చేస్తున్నారు. అయినప్పటికీ అదుపులోకి రాకపోవడంతో నివారణ చర్యలు కొనసాగిస్తున్నారు. పెట్టుబడి కూడా పెరుగుతుందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే పెట్టుబడి పెరిగి రైతులపై భారం పడింది. తెగులు నివారణకు మరింత పెట్టుబడి పెరుగుతుందన్నారు. మండలంలోని రామాపురం సిరిపురం రత్నవరం వల్లపురం తెల్లబెల్లి శ్రీరంగాపురం చాకిరాల తదితర గ్రామాలలో వరి పైర్లకు అగ్గి తెగులు సోకింది. వ్యవసాయ బావుల కింద సాగుచేసిన పైర్లు కూడా దెబ్బతిన్నాయి. రైతులు మాత్రం ఖర్చుకు వెనకాడకుండా తెగులు నివారణకు చర్యలు తీసుకుంటున్నారు.

# పోస్టల్ ప్రమాద భీమా పాలసీని చేసుకోవాలి

మునగాల ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ప్రమాద బీమా పాలసీ కుటుంబానికి ధీమా అని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు కోరారు. శుక్రవారం మునగాలలో తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రమాద బీమా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదికి రూ. 550 తో ప్రమాద బీమా చేయించుకుంటే ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే ఆ కుటుంబానికి రూ. 10 లక్షల ఆర్థిక భరోసా అందు తుందన్నారు. 18 నుంచి 65 ఏండ్ల లోపు వారు ఎవరైనా పాలసీ చేయించు కోవచ్చు అన్నారు. మరింత సమాచారం కొరకు దగ్గరలోని పోస్టాఫీస్ లో సంప్రదించాలని కోరారు. పాలసీ తీసుకున్నవారికి ప్రమాద జరిగితే కింద రూ ఒక లక్ష రీఎంబర్స్మెంట్ ఉంటుందని చెప్పారు. గ్రామాల్లో కూడా అనుభవం ఉన్న ప్రతి ఒక్కరు పేదల కోసం ఈ పథకాలను సద్వినియోగం చేసుకునే విధంగా సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐపిపిబి మేనేజర్ మణికంఠ, బిపిఎం దయాకర్ బిపిఎంలు హరిప్రసాద్, రామ నర్సయ్య, బ్రహ్మాచారి, నరేష్, అబెద, ముని, మోతీలాల్, సందీప్, సాయిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

కోదాడ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



ఆధారాలతో వార్తలు రాస్తే జీర్ణించుకోలేక మీడియాపై కావాలని అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, పత్రికలను కించపరిచే విధంగా మాట్లాడడం రామగుండం ఎమ్మెల్యే అనుచరులకు తగదని తక్షణమే వారి వ్యాఖ్యలను వెనక్కి తీసు కోవాలని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్య ఉంటేనే ఆధారాలతో పత్రికలు వార్తలు రాస్తాయన్నారు. అక్రమాల పైన రాసేవి ఇన్వెస్టిగేషన్ స్టోరీలని, ఇవి వారి సోర్సు ను బట్టి పత్రికల రాస్తాయని తెలిపారు. ప్రెస్ మీట్ లాగా అందరూ కలిసి ఒక దగ్గర కూర్చొని రాయరని, పక్కా సమాచారం ఉంటేనే పూర్తి ఆధారాలతో వార్తల ప్రచురిస్తారని గుర్తు చేశారు. రాజకీయ పరంగా ఏమైనా ఉంటే మీరు మీరు చూసుకోవాలి కాని, పరిధి దాటి మీడియాపై దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. తక్షణమే మీడియాపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా మీడియా పవర్ ఏంటో చూపిస్తామని హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు ముగ్గులు పోసిన అధికారులు

మునగాల ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మండల పరిధిలోని తాడ్వాయిలో అధికారులు ముగ్గులు పోయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ దీని దయ్యాలు మాట్లాడుతూ లబ్ధిదారులు ప్రభుత్వం సూచించిన కొలతల మేరకు నిర్మాణాలు చేపట్టాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద సూచించబడిన తాడ్వాయిలో కోట .రామిరెడ్డి ఇంటి నిర్మాణము కు ముగ్గులు పోసినట్లు తెలిపారు. లబ్ధిదారులకు బేస్మెంట్లో ఒక లక్ష రూపాయలు గోడలు పూర్తి అయ్యే సమయంలో ఒక లక్ష రూపాయలు స్లాబ్ పూర్తయిన సమయంలో రెండు లక్షలు ఇంటి నిర్మాణం పూర్తి అయిన వెంటనే ఒక లక్ష రూపాయలు ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో రూ 5 లక్షల మొత్తం లబ్ధిదారుల అందించనున్నట్లు తెలిపారు. ఇంటి నిర్మాణా లను త్వరితగతిన పూర్తి చేసి ఈ ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీనివాసరావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలిశెట్టి బుచ్చి పాపయ్య కాంగ్రెస్ నాయకులు మాతాంగి. బసవయ్య,వేనేపల్లి వీరబాబు,జిల్లేపల్లి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# కాజ్ వే మరమ్మతులు జరిపించాలి

**నడిగూడెం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మండలంలోని రత్నవరం గ్రామ ముందు ప్రధాన రహదారిపై కాజ్వే దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందిగా మారింది. చెరువు అలుగు పై కాజ్వే నిర్మించారు. వర్షాలకు దెబ్బ తినడంతో తాత్కాలికమరమ్మతులు జరిపించారు. అయినప్పటికీ పరిస్థితి యధా విధంగా తయారు కావడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ప్రస్తుతం భారీ వాహనాలు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది. తాత్కాలిక మరమ్మతులు జరిపించి చేతులు దులుపుకోవడంతో పరిస్థితి తిరిగి యధావిధికి చేరుతుంది. నిత్యము ఈ కాజ్వే ద్వారా నడిగూడెం తెల్లబెల్లి సిరిపురం వల్లపురం శ్రీరంగాపురం రామచంద్రాపురం కోదాడ తదితర గ్రామాలకు భారీ సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. కాజ్వే దెబ్బ తినటంతో సమస్యలు ఏర్పడుతున్నాయి. కాజ్వే పై ఎంత మాత్రం అప్రమత్తంగా ప్రయాణించిన ప్రమాదాలకు గురవుతారు. ఇప్పటికీ భారీ వాహనాలు పరిస్థితి. ఈ వేసవిలో నీటి ప్రవాహము ఉండదు. అధికారులు స్పందించి వెంటనే కాజ్వేకు శాశ్వత మరమ్మతులు జరిపించి ప్రజల ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు.

# రోడ్డు నిర్మాణంలో జాప్యం

నడిగూడెం, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త):
మండలంలోని రత్నవరం గ్రామం నుండి తెల్లబెల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణంలో జాప్యం చేస్తుండడంతో ప్రజల ఇబ్బందులు తొలగడం లేదు. గత రెండు మూడు సంవత్సరాలుగా రోడ్డు నిర్మాణ పనులు నిలిచి పోయాయి. దీంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. రోడ్డుపై కంకర తేలి గుంతలు పడి ప్రయాణం ఇబ్బందిగా మారింది. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహన చోదకులు కింద పడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. రోడ్డు నిర్మాణం చేపట్టాలని గతంలో పలు పార్టీల నాయకులు ఆందోళన చేపట్టినప్పటికీ నేటికీ ఫలితం దక్కలేదు. నిత్యం రహదారిపై ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రద్దీగా ఉండే రహదారి అధ్వానంగా ఉండడంతో ప్రయాణం ప్రాణాంతకంగా మారింది. బీటీ రోడ్డు నిర్మాణానికి ఉన్న రోడ్డును తవి కంకర పోశారు. వాహనాలు వస్తూపోతుండడంతో కంకర తేలి గుంతలు పడి ప్రయాణము చేయాలంటే నానా అవస్థలు పడుతున్నారు. బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ మధ్యలోనే రోడ్డు నిర్మాణ పనులు వదిలేసి వెళ్లినట్లు సమాచారం. అధికారుల స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**రెవిన్యూ అదరపు కలెక్టర్ జి. వీరారెడ్డి**

*భువనగిరి ,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*

మార్చి 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పై అధికారులతో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల వార్షిక పరీక్షలు 2025 మార్చి 5వ తేదీ నుండి మార్చి25వ తేదీ వరకు జరుగుతాయని,జిల్లా లో 29 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు రాసేందుకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 6208 మంది ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 6350 మంది మొత్తంగా 12558 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే పరీక్షల నిర్వహణకు ఉదయం 8గంటల వరకే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు.సంబంధిత అధికారులు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. ప్రశ్నాపత్రాల తరలింపు లో అత్యంత భద్రత తీసుకోవాలన్నారు. విద్యార్థులు సమయానుకూలంగా పరీక్షా కేంద్రాలకు చేరే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, నిరంతరం పరీక్ష కేంద్రాలలో విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ



పరిధిలో, ఎండలు ఎక్కువగా ఉన్నందున త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. .పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ పరీక్ష కేంద్రాలలో ఆకస్మికంగా సందర్శిస్తూ పరీక్షల నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సంబంధిత అధికారి చే జారీ చేయబడిన ఐడి కార్డులు ఉంటేనే తప్ప ఇతరులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం జరగదు అన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో భువనగిరి, చౌటుప్పల్ ఆర్ డి ఓ లు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, ఏ సి పి రమేష్,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రోజా రమణి , జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, జిల్లా ట్రెజరీ అధికారి సంపూర్ణ,మున్సిపల్ కమిషనర్ రాజలింగం,జిల్లా వైద్య అధికారి మనోహర్ ,తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

---

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*



భువనగిరి పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం మహమ్మద్ అమీన్ మెమన్ సహకారం తో పరీక్షల ప్యాడ్లు, పెన్నులు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గంధ్ర శ్రీకాంత్,పేరెంట్స్ కమిటీ చైర్మన్ డాక్టర్.శేక్ హమీద్ లు మాట్లాడుతూ.విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి క్రమశిక్షణతో చదవాలని , జీవితంలో ఏదీ సులభంగా రాదు అని కష్టపడితే అన్ని సాధ్యమే అని అన్నారు. సరైన సమయంలో లక్ష్యం దిశగా పనిచేయకపోతే గొప్ప భవిష్యత్తు కోల్పోతామని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు జీవితాంతంలో గుర్తుండేలా మంచి బహుమతి అందించాలని కోరారు. ఇలాంటి కార్య క్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు పరీక్ష సమయంలో నూతన ఉత్సాహం నింపిన వారవుతామని తెలిపారు. విద్యార్థి దశ నుండి, ప్రతి ఒక్క రు సేవాభావం కలిగి,ఉండాలని,అలాగే చక్కగా చదువుకొని పదవ తర గతి, ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇక్బాల్ చౌదరి,మహమ్మద్ అబ్రార్,వైస్ ప్రిన్సిపాల్ మందారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు,నవీన్ కుమార్,యాదయ్య, పాండు,లక్ష్ వ తదితరులు పాలుగొన్నారు.

---

# సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ఆదర్శంగా నిలవాలి

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*

:పట్టణ కేంద్రంలోని వాత్సల్య ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు.ముందుగా కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ వారిలో ఉండే భయాన్ని తొలగించి వారికి మార్గదర్శకులుగా ఉండాలని కోరారు. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ ఉంటుందని దానిని ఉపయోగించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని, వారి యొక్క సృజనాత్మకత ను వెలికితీయడానికి వాత్సల్య కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలియజేశారు. అనంతరం కళాశాల ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వాత్సల్య ఫార్మసీ కళాశాలలో చదివిన విద్యార్థులు విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్నారని, వాత్సల్య ఫార్మసీ ప్రొఫెసర్ శ్రీధర్ బాబు, ఫార్మాసూటికల్ అనాలసిస్ డిపార్ట్మెంట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ అభిరేండ్ల సునీల్, ఫార్మాసోటిక్స్ డిపార్ట్మెంట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ బల్ల భవాని, వాత్సల్య బి.ఫార్మసీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు సంయుక్త , మనీషా,నరేందర్ రెడ్డి, నర్మద, జి.వెంకటేష్, ప్రిన్సిపాల్ వెంకట సురేష్ వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బి.వి.రెడ్డి వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ గొల్లపెల్లి సురేష్, వాత్సల్య కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



---

# రోడ్డు భద్రత.. సమిష్టి బాధ్యత

*బీబీనగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*



రోడ్డు భద్రత అనేది ఒక సమిష్టి బాధ్యతగా భావించాలని ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల భాగంగా ఎయిమ్స్ ఆర్థోపెడిక్ విభాగం ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ప్రచారంలో భాగంగా రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలపై 34 జట్లకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి విచ్చేసిన రోగులకు రోడ్డు భద్రత పై ప్రచురించిన కరపత్రాలను పంపిణీ చేశారు. టి టి ఐ శిక్షణ బోధన సంస్థ, భువనగిరి, బీబీనగర్ ట్రాఫిక్ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో భద్రత పై వీడియోలను ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ కే. మనోహర్, రాచకొండ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి ఎం. ప్రభాకర్ రెడ్డి లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సీఐ ప్రభాకర్ రెడ్డి ట్రాఫిక్ సిఐ మధుసూదన్, ఎస్సై రమేష్, ఎయిమ్స్ అఫిషేయేటింగ్ డి. డాక్టర్ నితిన్ అశోక్ జాన్, మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ కళ్యాణి సూర్య ధనలక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బిపిన్ పి. వర్గీస్, మైక్రో బయాలజీ విభాగం అదనపు ప్రొఫెసర్ పిఆర్ఓ డాక్టర్ ఆర్. శ్యామల, ఎఫ్ఎమ్టి విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి తో పాటు పోలీసు అధికారులు, అధ్యాపకులు, వైద్య, నర్సింగ్ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

**భువనగిరి**

**వార్త**

# అక్రమ రిజిస్ట్రేషన్లపై విచారణ జరపాలి

*గుండాల , ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :*

గుండాల మండలంలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లపై విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం ఉదయం 10 గంటలకు భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డితో ఫోన్లో మాట్లాడారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సామాన్య రైతుల పహాణి నఖలు,ఛౌపాస్ల,రిజిస్ట్రేషన్, ఫౌతీ,ఆర్,యస్,ఆర్,రెవన్యూ సిబ్బంది నిర్లక్ష్యం,సాంకేతిక కారణాల వల్ల నవాబుపేట రిజర్వాయర్ కింద భూములు కోల్పోయిన రైతుల పట్టాదారు పాసుపుస్తకాలలో తప్పులను సరిచేయుటకు యేండ్ల తరబడి ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటున్న రెవిన్యూ అధికారులు రియల్ ఎస్టేట్ దళారులతో మిలాఖతయ్యి వ్యాపారులకు అనుగుణంగా రికార్డులను వెంటనే తారుమారు చేస్తున్నారని విమర్శించారు.గుండాల రెవిన్యూ శివారు సర్వే నెంబర్ 177లో మొహమ్మద్ యూసుబోద్దిన్ భూమిని ఉద్దేశపూర్వంగా కాజేయుటకు డిజిటల్ సంతకం ఫోర్జరీ చేసి ఆర్థిక నేరానికి పాల్పడిన వ్యక్తుల ను ప్రాసిక్యూట్ చేసి విచారణ వేగవంతం చేయాలని,దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.అక్రమ రిజిస్ట్రేషన్ లను ప్రోత్సహించిన,అందుకు సహకరించిన ధరణి ఆపరేటర్,ఇతర రెవిన్యూ సిబ్బందిపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# శివరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*



పట్టణ కేంద్రంలోని శ్రీ పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు నరాల జంగయ్య యాదవ్, సోమ రవీందర్ రెడ్డి, కాల్య స్వాతి, నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంధాలయ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, తంగళ్ళపల్లి రవికుమార్, కూర వెంకటేష్ దేవరకొండ నరసింహ చారి, బెండ శ్రీకాంత్, తాడూరి నరసింహ, పోకల యాదగిరి, గుర్రాల శ్రీనివాస్, కూర శివ, మంద యాదగిరి, కానుగంటి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు:

# ఈనెల 23న గురుకులాల ప్రవేశ పరీక్ష నిర్వహణ

*బీబీనగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల సొసైటీ ఆధ్వర్యంలో ఐదవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ఈనెల 23వ తేదీ ఆదివారం నాడు నిర్వహిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సబ్బు రూప, మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బి. మాధవి లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెంటర్ కోడ్ 252712, 252704 వీటి జి సెట్ ఐదవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు పరీక్ష రాసే విద్యార్థులు వలిగొండ కు వెళ్లకుండా బీబీనగర్ రైల్వే స్టేషన్ సమీపంలో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు వద్దకు రావాల్సిందిగా తెలిపారు. ఎంట్రన్స్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తన వెంట ప్యాడ్, హాల్ టికెట్, ఆధార్ కార్డ్, పాస్ ఫోటో బ్లూ లేదా బ్లాక్ కలర్ పెన్ వెంట తీసుకుని ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రానికి హాజరు కావాలని తెలిపారు.

# విద్యార్థులు బాగా చదివి వృద్ధిలోకి రావాలి

..మునుగోడు లో ఆకస్మిక తనిఖీ

..జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**మునుగోడు ఫిబ్రవరి 21 ప్రభాత వార్త** విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, మునుగోడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ, బాలికల,బాలుర వసతి గృహాలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని, తహసిల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో తనిఖీ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారికి అందిస్తున్న విద్య, భోజనం, తదిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకొని సమాజంలో మంచి స్థానాన్ని పొందాలని ఆమె చెప్పారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం తనిఖీ సందర్భంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, రిజిస్టర్లు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.తాసిల్దార్ కార్యాలయంలో ధరణి ఫైళ్లను పరిశీలించారు. ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి,మండల తహశీల్దార్ నరేందర్ తదితరులు ఉన్నారు.

# కరాటే లో అంతర్జాతీయంగా పథకాలు సాధించిన చిన్నారులను, అభినందించిన నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి


పెద్దవూర ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

నల్గొండ జిల్లా పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, యువ వ్యాపారవేత్త అయిన సంతోష్ కుమార్ గారి కుమారుడైన పాతనబోయిన విహాస్ వైజాగ్ లో జరిగిన 8వ అంతర్జాతీయ కరాటే పోటీలలో అండర్ 9 ఇయర్స్ విభాగంలో కటా విభాగంలో గోల్డ్ మెడల్ మరియు కుముతే విభాగంలో గోల్డ్ మెడల్ కలిసి రెండు గోల్డ్ మెడల్స్ సాధించాడు . అదేవిధంగా కుమార్తె అయిన పాతబోయిన సుదీక్ష కూడా అండర్ 10 ఇయర్స్ విభాగంలో కటా విభాగంలో బ్రాంజ్ మెడల్ మరియు కుముతే విభాగంలో సిల్వర్ మెడల్ కలిసి రెండు మెడల్స్ సాధించింది. చిన్నప్పటి నుండి ఇరువురు చదువులలో క్రీడలలో చురుగ్గా రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకురావడం గర్వకారణం అని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి గారు అభినందించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక , శరీర దేహదారుఢ్యనికి దోహదపడుతుందని , క్రమశిక్షణ అలవర్చుతుందని , ప్రస్తుత పరిస్థితులలో సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్ , మార్షల్ ఆర్ట్స్ పట్ల ప్రతి పాఠశాల నందు అవగాహన కల్పించాలని , చిన్ననాటి నుండి కఠోర సాధన చేస్తున్న చిన్నారులను అభినందించి , ఆశీర్వదించారు . అదే విధంగా యువ పారిశ్రామికవేత్త సంతోష్ కుమార్ టైకూన్ మీడియా వారు నిర్వహించినటువంటి అవార్డు కార్యక్రమలో తెలంగాణ బిజినెస్ ఇన్నోవేషన్ అవార్డు అందుకోవడం సంతోషాన్ని కలిగించిందని ఇది ఎందరో యువ పారిశ్రామికవేత్తలకు ఆదర్శప్రాయంగా ఉంటుందని భవిష్యత్ లోనూ వారు మరిన్ని పథకాలు సాధించాలని వారికి తన ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియచేశారు .



# యువత దేశానికి వెన్నెముక

టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లగాటి ప్రసన్న రాజ్





**కట్టంగూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త** యువత దేశానికి వెన్నెముక అని తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు నల్లగాటి ప్రసన్న రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పందేనపల్లి గ్రామంలో ఫ్లయింగ్ ఈగల్ యూత్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీల టిప్పు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ తన సొంత ఖర్చులతో మొదటి బహుమతి గెలుచుకున్న కట్టంగూర్ టీమ్‌కు రూ.30వేల నగదు బహుమతిని, అలాగే పందేనపల్లీ గ్రామానికి చెందిన ఫ్లయింగ్ ఈగల్ టీమ్ కు రూ.15వేల ద్వితీయ బహుమతి ని, ఈదులూరు టీమ్ కు రూ. 7వేల 5వందల నగదు బహుమతులను అందజేశారు . ఈ సందర్భంగా ఫ్లయింగ్ ఈగల్ యూత్ ఆధ్వర్యంలో నలగాటి ప్రసన్న రాజ్ ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ప్రసన్న రాజ్ మాట్లాడుతూ యువత దేశానికి వెన్నుముక లాంటిదని, ఇలాంటి క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు స్నేహ పూరితమైన వాతావరణం నెల కొల్పుతాయన్నారు. ప్రధానంగా దేశంలోని ఉన్న కొంత మంది యువత వక్ర మార్గంలో పయనిస్తూ డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ బంగారం లాంటి జీవితాలను ఆగం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లి తండ్రులు మనోవేదనకు గురవుతున్నారని, దేశం యొక్క భవిషత్ యువత మీదనే ఉన్నది కాబట్టి యువత అంత సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తే తన సహకారం ఎల్లవేళలా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, పిఎసియస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, మాజీ సర్పంచ్ ముప్పిడి యాదయ్య, గుండాల మల్లేష్ గౌడ్, మేకల రమేష్, చిట్యాల రాజీ రెడ్డి, గద్దపాటి నరసింహా, సుధాకర్, నాగరాజు, మహేష్, కొండి రుక్కమ్మ, గద్దపాటి సోమయ్య, సునీల్, గోగు బాల సైదులు, వరుణ్, సాయి తేజ, మోహన్, సునీల్ పాల్గొన్నారు.




# ఉచిత కంటి వైద్య శిబిరం

చండూరు,21ఫిబ్రవరి,ప్రభాతవార్త:




మునుగోడు మండల కేంద్రంలో మూడవ విడత ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఈ నెల 23వ తారీఖున ఆదివారం ఉదయం 9 గంటలనుండి ఒంటిగంట వరకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడులోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో నిర్వహించ నున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి ఫినిక్స్ ఫౌండేషన్ సౌజన్యం తో నిర్వహించే ఈ ఉచిత కంటి వైద్య శిభిరం కేవలం చండూరు మున్సి పాలిటీ 10 వార్డులకు మాత్రమేనని,పేషెంట్లకు రవాణా సదు పాయం కూడా ఉంటుందని,ఈ కంటివైద్య శిభిరాన్ని చండూరు మున్సిపాలిటీలోని ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రైతులకు యూరియా,క్రాప్‌లోన్ అందజేసిన

## ...సింగిల్‌విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి

నాంపల్లి,21ఫిబ్రవరి,ప్రభాతవార్త:



నాంపల్లి మండల కేంద్రంలోని సహకార సంఘం కేంద్రంలో రైతులకు యూరియా,క్రాప్‌లోన్‌ను సింగిల్‌విండో చైర్మన్ గట్టుపల్లి నర్సి రెడ్డి శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలకు ,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పాలన సాగుతోందని అన్నారు.రైతులకు పెట్టుబడికి క్రాప్‌లోన్స్ 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ వెంకట్‌రెడ్డి,హరీష్,సహకార సంఘం సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతును గెలిపించండి..

..సముద్రాల నగేష్

**చింతపల్లి,21ఫిబ్రవరి,ప్రభాతవార్త:** ప్రశ్నించే గొంతుక,పోరాడే వ్యక్తి పులి సర్వోత్తమ్‌రెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలని బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం చింతపల్లి మండలంలోని గోడుకొండ్ల,కుర్మేడు,కురంపల్లి ,వింజమూరు గ్రామాలలోని ఉపాధ్యాయులను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డి గెలుపుకొరకు బిజెపి నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న డిఏల విషయంలో పోరాటం చేస్తున్నా రన్నారు. పిఆర్సీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఉద్యమిస్తున్న పులి సర్వోత్తమ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చనమోని రాములు,దావ శ్రీనివాస్,మాజి ఎంపిటిసి ఎరిగిశెట్టి అనిత, సీనియర్ నాయకులు కనిగిరి గోవర్ధన్, కుక్కడపు రామకృష్ణ,రాజేష్,సాగర్,బాల్, జంగయ్యగౌడ్,కట్ట సైదులు, గొడుగు శ్రీనివాస్ యాదవ్, బజారు మహేష్, గోవింద్‌రాజు, పాల్గొన్నారు.



## భావవ్యక్తీకరణకు మాతృభాష అవసరం

ఇంచార్జ్ హెచ్ఎం గీ

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** భావవ్యక్తీకరణకు మాతృభాష ఎంతో అవసరమని ఇంచార్జ్ హెచ్ఎం గీత అన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాతృభాష ప్రాధాన్యతను తెలిపేలా పొడుపు కథలు, సామెతల వంటి పోటీలు నిర్వహించారు. పాఠశాలలోని వివిధ రకాల పుస్తకాలను ప్రదర్శించారు. తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా పలువురు విద్యార్థులు పోతురాజు, పిట్టలదొర, కథకులు, భటులు, రైతు, గీతకార్మికుడి వంటి వేషధారణలతో పాటు నాటికలు, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆమె బహుమతులు ప్రధానం చేసి మాట్లాడారు. జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకున్నా, ఇతర భాషలు ఎన్ని నేర్చుకున్నా మాతృభాషను నిర్లక్ష్యం చేయొద్దని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరూ తమ మాతృభాషను కాపాడుకునేందుకు కృషి చేయాలని కోరారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు అన్న విషయాన్ని ఆమె గుర్తుచేశారు. హిందీ



భాషోపాధ్యాయుడు బాలయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఆంగ్ల భాషపై మోజుతో తెలుగును మర్చిపోతున్నారని అన్నారు. ఆంగ్ల భాషను నేర్చుకోవాలి. కానీ, మన మాతృభాష తెలుగును మరవొద్దని చెప్పారు. మాతృ భాషపై పట్టు సాధిస్తే మిగిలిన అన్ని భాషలను సులభంగా నేర్చుకోవచ్చని తెలిపారు. ప్రపంచంలో ఎన్నో భాషలున్నా.. అందులో మాతృభాష చాలా గొప్పదన్నారు. మాతృభాష మాధుర్యాన్ని ముందు తరాలకు అందించేందుకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు నయీముద్దీన్, సాయిబాబా, మాధవి, నవ్య, సుశ్విత, శ్రీలత, తెలుగు భాషోపాధ్యాయుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.




## బొడ్డు బాబురావుకి డాక్టరేట్

*చిట్యాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*



పట్టణానికి చెందిన బొడ్డు బాబురావు కు మనం ఫౌండేషన్ ద్వారా హైదరాబాద్ లో గురువారం రాత్రి డాక్టరేట్ అవార్డు పొందడం పట్ల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ హర్షం వ్యక్తం చేశారు. సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులుగా బొడ్డు బాబురావు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు మనం ఫౌండేషన్ గుర్తించి ఈ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ భవనం లో గురువారం రాత్రి మాజీ బి.సి కార్పొరేషన్ చైర్మన్ ఒకలా భరణం క్రిష్ణ మోహన్ , డాక్టర్ ఆది నారాయణ, రిటైర్డ్ జడ్జి నేరళ్ళ మాల్యాద్రి చేతుల మీదుగా బాబురావు అవార్డు పొందటం శుభపరిణామం అని కొనియాడారు.

## నార్కట్ పల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గంజి రమేష్

*నార్కట్‌పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 21*

నార్కట్ పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామానికి చెందిన గంజి రమేష్ ను నార్కట్‌పల్లి మండల పద్మశాలి అధ్యక్షుడిగా నియమించారు. శుక్రవారం మండలంలోని యల్లారెడ్డిగూడెం పద్మశాలి సంఘ అన్న సత్రం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నల్గొండ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పుట్టబోతుల సత్యనారాయణ రమేశ్‌కు నియామక పత్రం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను జిల్లా పద్మశాలి సంఘం నియమావళికి లోబడి పద్మశాలి ఐక్యత సంక్షేమం అభివృద్ధి కోసం సంఘం



చేపట్టే ప్రతి కార్యక్రమంలోనూ భద్రతతో పాల్గొని సంఘ పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల సత్యనారాయణ. జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు పెండం ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

## పద్మమ్మకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 21*



మండలంలోని చిన్నతుమ్మలగూడెం గ్రామానికి చెందిన పడమటి పద్మమ్మ అనారోగ్యంతో మరణించారు. నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ఆమె మతి పట్ల సంతాపం తెలుపుతూ శుక్రవారం వారి నివాసంలో మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో బండ సాగర్ రెడ్డి, మాజి సర్పంచ్ రాజు, మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన వేముల

*నార్కట్‌పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 21*



మండలంలోని అమ్మనబోల్ గ్రామానికి చెందిన ఇంద్రారెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన కందూరు పండుగ కార్యక్రమంలో నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరూ చల్లగా ఉండాలని ప్రార్థించారు. ఆయన వెంట బండ సాగర్ రెడ్డి, బింగి కొండయ్య, పుల్లెంల అచ్చాలు, సిద్దగోని స్వామి గౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ బ్రదర్ ఫౌండేషన్ వారిచే గ్రంథాలయం ప్రారంభం

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 21*



బిగ్ బ్రదర్ ఫౌండేషన్ వారి సహకారంతో సుమారు 20 వేల రూపాయల గ్రంథాలయ సామగ్రి, 10 వేల రూపాయల విలువైన పుస్తకాలతో ఈ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. అలాగే మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వారు కళాశాలకు ఎన్ఎస్ఎస్ యూనిట్ మంజూరు చేయడం జరిగినది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్ఎస్ఎస్ యూనిట్ మంజూరు పత్రాన్ని ప్రధానా చార్యులు సి. హెచ్. మాధవీలత కి అందించడం జరిగినది. దేశానికి, సమాజానికి సేవ చేయడంలో ఎన్ఎస్ఎస్ పాత్ర మరియు విద్యార్థుల ప్రాధాన్యతను గురించి వివరించారు. ప్రధానాచార్యులు సిహెచ్ మాధవీలత మాట్లాడుతూ కళాశాలకు గ్రంథాలయ సౌకర్యం చేకూరడం వలన విద్యార్థులు జ్ఞాన సముపార్జనకు సద్వినియోగం చేసుకుంటారని, అలాగే ఎన్ఎస్ఎస్ యూనిట్ మంజూరు అయినందున విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో పాటు తమ మూర్తిమత్వాన్ని పెంపొందించుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రంథాలయ ఏర్పాటుకు సహకరించిన బిగ్ బ్రదర్ ఫౌండేషన్ కి, ఫౌండేషన్ మెంబర్ శివ నాయక్ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ మంజూరు చేసిన మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో తిగిశి హనుమంతు, లైబ్రేరియన్ అజయ్ చంద్ర , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రఘువీర్ మరియు కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మమ్మ మృతి పట్ల సంతాపం తెలిపిన ఉషయ్య, నాయకులు



**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 21** మండలంలోని చిన్నతుమ్మలగూడెం గ్రామానికి చెందిన పడమటి శ్రీనివాసరెడ్డి మాతృమూర్తి పడమటి పద్మమ్మ అనారోగ్యంతో పొరమపదించారు. ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అరిపించారు నార్కట్‌పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎంపీటీసీ ఉంద్రా భాగ్యమ్మ లింగారెడ్డి, మాజీ సర్పంచ్ రాజు, కాంగ్రెస్ నాయకులు బండ సాగర్ రెడ్డి, యుగేంధర్ రెడ్డి, జాన్ రెడ్డి, బొడిగే స్వామీ పాల్గొన్నారు.

## అంతుచిక్కని వ్యాధితో నాటుకోళ్లు మృతి

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని ఓఇంట్లో పెంచుకుంటున్న తొమ్మిది పెంపకం (నాటు) కోళ్లు శుక్రవారం అకస్మాత్తుగా మృతి చెందాయి. ఆగ్రామానికి చెందిన ఓఇంట్లోని పెరటిలో పెంచుతున్న తొమ్మిది నాటుకోళ్లు అంతుచిక్కని వ్యాధితో మృత్యువాత పడ్డాయి. గురువారం వరకు ఆరోగ్యంగా ఉన్న కోళ్లు అకస్మాత్తుగా మృతి చెందటంతో పెంపకందార్లు ఆందోళన చెందుతున్నారు. కోళ్లు మృతి చెందటంతో తమకు ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని పెంపకందార్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజుల వ్యవధిలో గ్రామంలో పలువురుకి చెందిన కోళ్లు మృత్యువాత పడ్డాయని తెలిపారు. బర్డ్‌ఫ్లూ వైరస్ లక్షణాలు నాటుకోళ్లకు వ్యాప్తి చెందినట్లు ఆగ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పశువైద్యాధికారులు స్పందించి కోళ్లు మృత్యువాత పడకుండా తగిన సూచనలు చేసి కోళ్లకు పరీక్షలు నిర్వహించి కాపాడాలని గ్రామస్తులు, పెంపకందార్లు కోరుతున్నారు.

## భూపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

*నార్కట్‌పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 21*

నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయనను వారి నివాసంలో నల్లగొండ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్ రెడ్డి, నార్కట్‌పల్లి మాజీ ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రావుల శ్రీను, రేగట్టే మహేందర్ రెడ్డి, దోనాల నాగార్జున రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.






# మాతా, శిశు మారణాలను తగ్గించడంలో భాగంగా మాతా,శిశు మరణాలు సంభవించడానికి గల కారణాలను విశ్లేషించాలి





*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 21*

శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారు లతో నల్గొండ జిల్లా డివిజన్ కు సంబంధించి మాతా, శిశు మరణాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మాతా, శిశు మరణాలు సంభవిస్తే ఈ విషయాన్ని అందరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా మాత ,శిశు మరణాలను అరికట్టడంలో అంగన్వాడి, ఆశాలది కీలకపాత్ర అని చెప్పారు. అనారోగ్యం కారణంగా మరణాలు సంభవించినప్పుడు వైద్యులు, నర్సులు ,మెడికల్ సహాయం అవసరం అవుతుందని, అయితే అవగాహన లోపం,పౌష్టికాహార లోపం, నిర్లక్ష్యం వంటి కారణాలవల్ల మాత, శిశు మరణాలు సంభవిస్తే సరైన విధంగా వారికి అవగాహన కల్పించకపోవడం వల్లనే మరణాలు సంభవిస్తున్నాయని అర్థం వస్తుందని తెలిపారు. ఈ విషయంలో అంగన్వాడీ,ఆశలు కీలక పాత్ర పోషించాలని కోరారు. దేవరకొండ ప్రాజెక్టుపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, సిడిపివోలు ప్రతినెల ఆశా ,అంగన్వాడీలతో సమావేశాలు నిర్వహించి గర్భిణీ స్త్రీలకు అన్ని విషయాల పట్ల కౌన్సిలింగ్ ఇవ్వాలని, ప్రత్యేకించి వైద్య పరీక్షలు, పౌష్టికాహారం, తీసుకోవాల్సిన ఇతర జాగ్రత్తలపై తెలియ జేయాలని, మహిళ గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం వరకు, అలాగే ప్రసవం అయిన తర్వాత బిడ్డకు పాలు పట్టడం వరకు ఏం చేయాలో స్పష్టంగా తెలియజేయాలి అన్నారు. ఇకపై ఎక్కడైనా మాత శిశు మరణాలు సంభవిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని, అందువల్ల అంగన్వా డీలు, ఆశలు, డాక్టర్లు అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.మాత ,శిశు మరణాల కారణాలపై విశ్లేషణ చేయాలని, మహిళలు గర్భం దాల్చిన వెంటనే ఆశాలు ప్రతిరోజు వారి ఇంటికి వెళ్లి గమనించాలని తెలిపారు .కొన్ని మరణాలు మేనరికం, మూఢనమ్మకాలు, పౌష్టికాహారం తీసుకోక పోవడం వంటి కారణాలవల్ల జరుగుతున్నాయని, ఇలాంటి విషయాలలో తల్లి దండ్రులకు, గర్భిణీ స్త్రీలకు పూర్తిస్థాయిలో కౌన్సిలింగ్ చేయాల్సిన బాధ్యత అంగన్వాడీ, ఆశాలతో ఆశాలపై ఉందని అన్నారు. ఎక్కడైనా మాతా, శిశు మరణాలు సంభవించిన చోట చనిపోవడానికి గల కారణాలను విశ్లేషిస్తే ఒకవేళ సరైన విధంగా వైద్యం అందించి సకాలంలో వారికి కౌన్సిలింగ్ చేసినట్లయితే బతికేందుకు గల అవకాశాలను బేరిజు వేసుకొని ఇకపై మాత, శిశు మరణాలు సంభవించకుండా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు.కౌన్సెలింగ్ ద్వారా 80 మరణాలను అరికట్టవచ్చని చెప్పారు. పౌష్టికాహారం లోపం లేకుండా అవగాహన కల్పించాలని, మహిళా గర్భం దాల్చక ముందు నుండే మల్టీ విటమిన్ టాబ్లెట్లు వినియోగించే విధంగా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కట్టంగూరు, లైన్ వాడ ,కేతపల్లి, చిట్యాల, కనగల్ ,రాములబండ, మాన్యం చెలుక ,తదితర ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల పరిధిలో గత సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు సంభవించిన మరణాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మాతా శిశు మరణాలు సంభవించకుండా ప్రతి ఒక్కరు సమన్వయంతో కృషిచేసి చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ వందన ,డాక్టర్ స్వరూప రాణి, డాక్టర్ కల్యాణ చక్రవర్తి ,వైద్యాధికారులు, సిడిపిఓలు, ఆశ, అంగన్వాడీ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు .

# ఫుడ్ సెక్యూరిటీ అధికారులు తరచూ దాడులు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ ప్రతినిధిప్రభాతవార్త ఫిబ్రవరి 21*

హోటల్లు, రెస్టారెంట్లు, మాల్స్, చిన్న చిన్న బడ్డీ కోట్లు తదితర ప్రదేశాలలో కల్తీ ఆహార పదార్థాల వల్ల ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచూ దాడులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆహార భద్రత సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చికెన్ విషయంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం ఫుడ్ సేఫ్టీ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి సంయుక్తంగా పనిచేయాలని అన్నారు .ఎక్కడైనా రెస్టారెంట్లు, హోటల్లు బడ్డీ కోట్లు, తోపుడు బండ్లు వారు వాడిన నూనెలను తిరిగి వాడడం ,అలాగే కాలపరిమితి ముగిసిన ఆహార పదార్థాలను వాడటం వంటివి చేయకుండా తరచూ దాడులు నిర్వహించాలని, ఎవరైనా అలాంటి వాటికి పాల్పడితే సీజ్ చేయడమే కాకుండా, కేసులు నమోదు చేయాలని చెప్పారు. ఈ విషయంపై ఫుడ్ సేఫ్టీ జోనల్ అధికారి జ ్యో తి ం ్ర ం ు వ ా ట ్ల ా డ ు త ూ ఇప్పటివరకు అభద్రత ఆహార పదార్థాలను వినియోగించి నందుకు గాను నల్గొండ జిల్లాలో 16 కేసులు నమోదు చేయడం జరిగిందని



జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లాలో కేజీబీవీలు, అంగన్వాడీలు జిజిహెచ్ తదితర సంస్థల్లో పెద్ద ఎత్తున విద్యార్థులకు, పేషెంట్లకు భోజనం సరఫరా చేస్తున్నారని అప్పుడప్పుడు వీటన్నిటిని తనిఖీ చేయాలని, అలాగే హాస్టల్లు ఇతర భోజనం సరఫరా చేసే అన్ని చోట్ల తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు .ఇకపై తరచు ఫుడ్ సేఫ్టీ మీటింగ్ లు నిర్వహించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, ఎవరైనా కల్తీ ఆహార సరుకులు , ఆహారాన్ని అమ్మిన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలలో అలాంటి వస్తువులు వాడకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, మరొకరు అలాంటి వాటికి పాల్పడకుండా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని ఆమె ఆదేశించారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, వ్యవసాయ శాఖ జెడి శ్రావణ్, డిఈఓ బిక్షపతి, ఎస్బి డీఎస్పీ రమేష్, డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ప్రజలు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి:

ఎస్సై సతీష్ రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21:** ప్రజలు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ నెమ్మదిగా వాహనాలు నడపాలని హాలియా ఎస్సై సతీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీలో ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బారి కేడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది రోజులుగా కష్టపడుతూ రోడ్డు ప్రమాదాలు నివారణకి దాదాపు 30 వేల రూపాయలతో రెండు చోట్ల భారికేట్లు ఏర్పాటు చేసిన ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్, ఫౌండేషన్ సభ్యుల సేవలను అభినందించారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు రహదారి భద్రత చర్యలు తీసుకోవడం మా బాధ్యతగా భావిస్తు న్నామని, భవిష్యత్తులో మరిన్ని భద్రత ఏర్పాట్లు




చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సాయి బృందావన్ కాలనీ అధ్యక్షులు అలుగుల శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది జానీ మైఖేల్, మన్నెం కోటి, మోకరాల అనిల్, గంగుల అంజి యాదవ్, మేకల శివ యాదవ్, కొత్తపల్లి ప్రసాద్ ముదిరాజ్, వల్లందాసు సైదులు గౌడ్, అనుముల మధు, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు, 317 పరిష్కారం, సర్వీస్ రూల్స్ సాధనే ధ్యేయంగా పనిచేస్తా

గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 21** ఉమ్మడి నల్గొండఖమ్మం వరంగల్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఈరోజు నల్గొండ వేదికగా ప్రెస్ మీట్ నిర్వహించి ఉపాధ్యాయుల సమస్య సాధనే ధ్యేయంగా పనిచేస్తానని తెలియజేశారు. గడిచిన దశాబ్ద కాలంగా ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతూ 18 పైగా పోలీస్ కేసులను అనుభవిస్తూ కూడా ఉద్యోగం పెన్షన్ లేకున్నా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసంపని చేశాను.రానున్న రోజుల్లో సిపిఎస్ రద్దు, 317 పరిష్కారం,ఉమ్మడి సర్వీసు రూల్స్, హెల్త్ కార్డ్స్,పెండింగ్ డిఏలు మరియు మంచి పిఆర్సి సాధన లక్ష్యంగా పనిచేస్తానని అని అన్నారు.గురుకుల ఉపాధ్యాయులనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వారికి 010బడ్జెట్ వేతనాలతో పాటు, హెల్త్ కార్డ్స్, ఇద్దరు హాస్టల్ వార్డెన్ లను ఇప్పించడం,వచ్చే విద్యా సంవత్సరం 9:00 నుండి పాఠశాల సమయాన్ని తెప్పించడం.రిలి దీలి లకు గెజిటెడ్ హోదా కల్పించడం.మరియు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 వేతనాలు, హెల్త్ కార్డ్స్, శిబిగి రిలి హిందీ పోస్ట్ మంజూరు చేయించి పదోన్నతుల్లో కూడా అవకాశం కల్పించడం.శీశీతి ఉద్యోగులకు పే స్కేల్ వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి ఇప్పించడానికి కృషి చేస్తూ నాన్ ఫైనాన్సియల్ సమస్యలు కూడా పరిష్కరించంప జేయడం. రీబితీజు సోదరీమణులందరికీ కూడా పేస్కేల్ ఇప్పించడం,10 లక్షల వరకు హెల్త్ కార్డ్స్ ఇప్పించడం.ఎయిడెడ్ పాఠశాలను కూడా ప్రభుత్వములో కలపాలని మేనిఫెస్టోలో పెట్టుకోవడం జరిగింది, కావున తప్పకుండా కృషి చేస్తాను.ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ అధ్యాపకులకు విద్యా సంస్థలు కూడా సమాన పనికి సమాన వేతనం కల్పించడం, బిశినీ సౌకర్యం, హెల్త్ కార్డ్స్, గుర్తింపు కార్డులు, బ్యాంకుల ద్వారా వేతనాలు ఇవ్వడం.ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఉపాధ్యాయులు అధ్యాపకులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది.

# మొక్కలను సంరక్షించాలి

...పిడి శేఖర్‌రెడ్డి

**చింతపల్లి,21ఫిబ్రవరి,ప్రభాతవార్త:** గ్రామాలలోని నర్సరీలలో మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పిడి శేఖర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని నర్సరీని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా పిడి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నర్సరీలలో మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని శాఖ అధికారులను ఆదేశించారు.వేసవిలో మొక్కల సంరక్షణ బాధ్యత పకడ్బంధీగా ఉండాలని సూచించారు.వేసవి కారణంగా మొక్కలు చనిపోకుండా ఎప్పటికప్పుడు అధికారులు నర్సరీలను పరిశీలించి మొక్కల అభివృద్ధికి కావల్సిన చర్యలు చేపట్టాలని సూచించారు.ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్య దర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.ఆయన వెంట ఎంపిడివో సుజాత,ఎపివో శౌరిరెడ్డి,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.



# యాదగిరీషుని సన్నిధిలో ఘనంగా కొనసాగుతున్న మహాకుంభాభిషేక సంప్రోక్షణ

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో శ్రీస్వామి వారి సువర్ణ దివ్యవిమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోత్సవ అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో శుక్రవారం శ్రీస్వామి వారి సన్నిధిలో నిత్యారాధనల అనంతరం శ్రీస్వామి వారి సువర్ణ దివ్యవిమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవాలలో భాగంగా తిరువీధి సేవ, చతుస్థానార్చన, విమాన దిగ్దేవతా విశేష హోమములు, పంచ వింశతి కలశ స్నపనం, మూలమంత్ర మూర్తి మంత్ర హవనము, నిత్య పూర్ణాహుతి, నివేదిన, నీరాజన మంత్రపుష్పము, శాత్తుమరై, తీర్థప్రసాద గోష్టికార్యక్రమాలను శ్రీపాంచరాత్రాగమ శాస్త్రానుసారంగా శ్రీశ్రీశ్రీ వానమామలై మఠం 31వ మధుర కవి రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణల ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చక బృందం, వేదపండితులు, పారాయణీకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంకాలం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీస్వామి వారి సువర్ణ దివ్య విమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవములలో భాగంగా సాయంత్రం 6 గంటలకు శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణం, ద్వారాది కుంభార్చన, చతుస్థానార్చనలు, మూర్తి మంత్ర హోమములు,



ధాన్యాధివాసము, నిత్య పూర్ణాహుతి, నివేదన, తీర్థ ప్రసాద గోష్టి, తిరువీధి సేవ, ఆలయంలోకి వేంచేయుట మొదలగు శ్రీపాంచరాత్రాగమ శాస్త్రానుసారంగా వేడుకలను వైభంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా పలువురు కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట*

)ఎన్నికల విధులను సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశమందిరం లో పిబ్రవరి 27 న నిర్వహించబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పి ఓ, ఎ పి ఓ,ఓపిఒ,మైక్రోఅబ్జర్వర్ లకు నిర్వహించిన శిక్షణలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పిబ్రవరి 27 నాడు నిర్వహించడం జరుగుతుందని ఎ ఒక్కరికి విధుల నుండి మినహాయింపు లేదని అందరు తప్పనిసరిగా హాజరు కావాలని విధుల పట్ల ఎవరు అలసత్వం వహించరాదు అని సూచించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పింక్ కలర్ బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహిస్తారని, బ్యాలెట్ పేపర్ పై ప్రాధాన్యత ప్రకారం ఎలక్షన్ కమిషన్ వారు ఇచ్చే వైలెట్ స్కెచ్ పెన్ తో మాత్రమే పోటీ చేసే అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3 తదితర రోమన్ అంకెలు సీరియల్ ప్రకారం వేయాలని,మధ్యలో అసంపూర్తిగా నెంబర్లు వేసిన, పేర్లు రాసిన, తెలుగు ఇంగ్లీష్ అక్షరాలతో రాసిన ఓటు చెల్లదు అని అన్నారు.పిబ్రవరి 26 నాడు ఉదయం 7 గంటల కే సిబ్బంది అందరు బ్యాలెట్ పంపిణి కేంద్రాలకి చేరుకోవాలని, అక్కడ తమకి కేటాయించిన పోలింగ్ కేంద్రం కు సంబంధించి ఓటర్ల జాబితా,అన్ని ఫారం లు, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్స్ లు, ఎలక్షన్ సామాగ్రి, ఇండెలీబుల్ ఇంక్ బాటిల్ లాంటివి అన్ని ఉన్నాయో లేవో జాగ్రత్తగా పరిశీలించి నిర్దారణ చేసుకోవాలని



లేకపోతే అధికారులకు తెలియపర్చాలని అన్నారు.ప్రతి 2 గంటలకి ఒక్కసారి పోలైనా ఓట్లు సంఖ్యను పి ఓ డైరీ లో నమోదు చేసుకుంటూ ప్రిసైడింగ్ అధికారి పై అధికారులకి తెలియజేయాలనీ సాయంత్రం 4:00 గంటలకి ఓటు వేయటానికి పోలింగ్ కేంద్ర ఆవరణలో ఓటర్లు క్యూ లో నిల్చొని ఉంటే వారికి చివరి నుండి మొదటి వ్యక్తికి సీరియల్ ప్రకారం నెంబర్లు ఇవ్వాలని తెలిపారు.తక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు మధ్యాహ్న సమయానికే వంద శాతం పోల్ అయినా కానీ సాయంత్రం 4:00 గంటల వరకు పోలింగ్ కేంద్రాలు ముసివేయకూడదని సాయంత్రం 4:00 గంటల తర్వాత ఎజెంట్స్ సమక్షంలోనే బ్యాలెట్ బాక్స్ లు సీల్ చేసి ఎజెంట్స్ కి ఫారం 16 ఇచ్చి ఎస్కార్ట్ ద్వారా పోలింగ్ రిసీవింగ్ కేంద్రాలకు తరలించాలని తెలిపారఈ కార్యక్రమం లో ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాసరాజు, డి టి వేణు, ఎలక్షన్ ట్రైనర్స్ రమేష్, వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

అడిగిన వెంటనే కోర్కెలు తీర్చే ఆ బోలా శంకరుడు శ్రీ సత్య సాంబ శివ స్వామి వారి మహాశివరాత్రి వేడుకలు ఈనెల 24 నుండి 27 వరకు నాలుగు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు సంతోషిమాత దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ తెలిపారు .శుక్రవారం సూర్యాపేట శ్రీ సంతోషిమాత దేవాలయ ఆధ్యాత్మిక గ్రంథాలయంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకల ప్రచార కరపత్రాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా ఈ నెల 24 సోమవారం ఉదయం 10:15 నిమిషాలకు కలశ స్థాపనతో ప్రారంభమై ఉదయము, సాయంత్రం రుద్రహోమం ఈనెల 25 మంగళవారం ఉదయం, సాయంత్రం రుద్ర హోమం 26 బుధవారం మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 6 గంటల నుండి 12 గంటల వరకు శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి పంచామృతల తో అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులే స్వయంగా స్వామివారి గర్భగుడిలోకి ప్రవేశించి వారి స్వహస్థలతో అభిషేకం చేసుకోవచ్చని తెలిపారు. శివరాత్రి సందర్భంగా రుద్రహోమం , మారేడు దళ అర్చన, మహాలింగార్చన శివలింగాకృతిలో దీపోత్సవం, లింగోద్భవ కాల అభిషేకం, ఎదుర్కోళ్ళు, శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈనెల 27 గురువారం ఉదయం 9 గంటలకు అన్నాభిషేకం, పూర్ణాహుతి నిర్వహించి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్చి ఒకటి నుండి మూడు వరకు సంతోషిమాత దేవాలయంలో నూతన జీవద్వజ పునర్ ప్రతిష్ట కార్యక్రమం కూడా అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రతిష్ట కార్యక్రమానికి పుష్పగిరి పీఠాధిపతి అభినవోదండ విద్యా భారతి స్వామి కర కమలములచే ప్రతిష్టా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారుల ఆశీస్సులు పొందాలని తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ,కమిటీ సభ్యులు కొత్త మల్లికార్జున్, తాళ్లపల్లి రామయ్య, బెలి దే అశోక్, బ్రాహ్మ0డ్లపల్లి మనోహర్ గుప్త, యామా వెంకటేశ్వర్లు, దేవరశెట్టి సోమయ్య, పూస నాగయ్య,భక్తులు బొమ్మిడి పద్మ, బచ్చు నీరజ, చాపల శైలజ, నిమ్మల రేణుక, ఓరుగంటి జగదీశ్వరి, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# మేళ్లచెరువు తిరునాళ్ల జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

*మేళ్లచెరువు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో మహా శివరాత్రి కళ్యాణ మహోత్సముల, బ్రహ్మోత్సవముల తిరునాళ్ల జాతర ఏర్పాట్లను శుక్రవారం జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ పరిశీలించారు. తొలుత శ్రీస్వయంభు శివలింగమును దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. తదు పరి ఆలయ ప్రాంగణంలో క్యూలైన్లను, ఉమ్మడి రాష్ట్ర స్థాయి ఎద్దుల పందెముల ఏర్పాట్లను, కబడ్డీ పోటీల ఏర్పాట్లను, లైటింగ్ ప్రభల ప్రాంగణం ఏర్పాట్లను,అన ్న ప్రసాద వితరణ ఏర్పాట్లను, వాహనముల పార్కింగ్‌ల ఏర్పాట్లను పరిశీలించారు. జాతర గురించి అన్ని వివరాలను కార్యనిర్వహణ అధికారి గుజ్జ ుల కొండారెడ్డితో చర్చించారు. ఈ కార్యక్రమాల్లో సిఐ రజితారెడ్డి,ఎస్ఐ పరమేష్,ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,కూన్‌రెడ్డి కొండా రెడ్డి,లంకెల నర్సి ంహారెడ్డి,ధర్మకర్తలు,జాతర కమిటీల సభ్యులు పాల్గొన్నారు

# కృష్ణ నీటి పై కళ్ళున్న కబోధిలా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



:కృష్ణానది నీటిని అక్రమంగా ఆంధ్రకు తరలిస్తున్నా అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కండ్లున్న కబోదిలా ఉందని, మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమే మాట్లాడారు. నాగార్జునసాగర్ కు వెయ్యి టీఎంసీల నీరు వస్తే అందులో 60 ఆంధ్ర, 40 తెలంగాణ వాడుకోవాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు పదివేల క్యూసెక్కుల నీటిని ఆంధ్రకు దొంగతనంగా తరలించారని అన్నారు. వాళ్లకు రావాల్సి న నీటినే కాకుండా ఇంకా అక్రమంగా నీటిని తరలిస్తున్నప్పటికీ ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి లు నోరు మెదపకపోవడం మన దౌర్భాగ్యమన్నారు.ఎ.తెలంగాణను ఎడారిగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందని, భవిష్యత్తులో ఉమ్మడి నల్లగొండ జిల్లా సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు, భువనగిరి ల నియోజకవర్గ ప్రజలు తాగునీటికీ కూడా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, వేసవికాలం ముందే రైతులు వేసిన పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలయ్యే ప్రమాదం ఉందని, రైతులు అప్పుల పాలై రాష్ట్రంలో రోజుకి ఒకరు ఎక్కడో ఒకచోట ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రైతులకు సాగునీరు అందించాలని,వారి సంక్షేమం కోసం అనేక ప్రాజెక్టులు చేపట్టి సాగునీరు, త్రాగునీరు అందించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, మాజీ జెడ్పిటిసి సభ్యుడు బీరు మల్లయ్య, మండల అధ్యక్షుడు జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, పుట్ట వీరేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఖాజా ఆజిముద్దీన్, బబ్లు భాయ్, తదితరులు పాల్గొన్నారు. .

# అంతర్గత మార్కులను పరిశీలించిన ఉపాధ్యాయ కమిటీ

.మాడుగులపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మార్చిలో నిర్వహించనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించేందుకు చేపట్టిన పలు కార్యక్రమాలలో భాగంగా అంతర్గత మార్కుల పరిశీలన జరుగుతుందని బృంద నాయకులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రమేష్ అన్నారు. మండలంలోని పాముల పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం పదవ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలనలో భాగంగా, పాఠశాలలో జిల్లా స్థాయి మార్కుల పరిశీలన బృందం అంతర్గత పరీక్షల్లో విద్యార్థులకు వేసిన మార్కులు, పరీక్షలు రాసిన విధానం, ఫెయిర్ నోటు పుస్తకాలు తదితరాలను పరి శీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి బృంద సభ్యులు సుధాకర్, ఉపేందర్, లతోపాటు,పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నంద్యాల



లక్ష్మా రెడ్డి,ఉపాధ్యాయులు సతీష్ కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సుమతి, కోటి రెడ్డి, సోమాని, పీడీ రవీందర్, సాంబయ్య, సైదులు తదితరులున్నారు.

## రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

మాడుగులపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాత వార్త.

మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో, రెడ్ బుక్ డే సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి కమ్యూనిజం చాలా అవసరం ఉందని అన్నారు, అలాగే మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో రైతులు పెట్టుకున్నటువంటి దరఖాస్తులు రిజెక్టుల పేరుతోటి చెత్తబుట్టలు నింపుతున్నాయి తప్ప, రైతాంగ సమస్యలు పరిష్కారమయ్యే పరిస్థితి లేదు. అలాగే మిస్సింగ్ సర్వే నెంబర్లు, మోటేషన్, పౌతీలు దరఖాస్తులు పరిష్కారం చేయమని రైతులు ఎన్నో విధాలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా, పని అవుతున్న పరిస్థితి కనపడుటలేదు. క్షేత్రస్థాయిలో అధికారులు అన్యాక్రాంతంగా రికార్డులు మారిన వ్యక్తుల తోటి లాలూచి పడి, నిజమైన లబ్ధిదారులకు అన్యాయం



చేస్తున్నటువంటి పరిస్థితి ఉన్నదని, ఇప్పటికైనా రైతాంగ సమస్యలను క్షేత్రస్థాయిలో నిజనిర్ధారణ చేసి వారికి న్యాయం చేయకపోతే భవిష్యత్తులో ఉద్యమ కార్యాచరణ చేపడతామని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి, పుల్కెంల శ్రీకర్ నాయకులు బొమ్మ కంటి అంజయ్య,జూకూరి నాగయ్య నాయకులు వెంకట్ రెడ్డి నర్సి రెడ్డి ,వెంకటయ్య రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి నగదు అందచేత

మాడుగులపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాత వార్త



.మండలంలోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాడుగులపల్లి లో, 2024 విద్యా సంవత్సరం లో, పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన, విద్యార్థిని, పి త్రివేణి కి, గురువారం నాడు, పిడుగు రాళ్ళ లో, నామ్ ఎక్స్‌ప్రెస్, (ఎస్ ఎచ్ 2 ) స్టేట్ హైవే మాడుగులపల్లి టోల్ ప్లాజా వారి ఆధ్వర్యంలో, పది వేల రూపాయల చెక్కును అందచేశారు. అందుకు నామ్ సంస్థ కు కృతజ్ఞతలు తెలిపిన పిద్యార్థిని. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో చక్కటి ప్రతిభ కనబర్చిన విద్యార్థిని త్రివేణి ని, మాడుగులపల్లి (ఎమ్ఈఓ) వెంకటమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు పలువురు అభినందించారు.

## ఇసుక కోసం పంచాయతీ సెక్రటరీ ల అనుమతి పొందాలి



మాడుగులపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాత వార్త

.మండల వ్యాప్తంగా ఇసుక కావలసిన వారు, ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీ ల అనుమతి తో, మన ఇసుక యాప్ లో, ఒక ట్రాక్టర్ ఇసుకకు వంద రూపాయల రుసుము చెల్లించి, ఉదయం ఆరు గంటలనుండి సాయంత్రం ఆరు గంటల లోపు మాత్రమే ఇసుక రవాణా చేయాలని, అలా కాకుండ నిబంధన లు అతిక్రమించి ఇసుక రవాణ చేసినట్లయితే జరిమాన విధించడం, ట్రాక్టర్ ను సీజ్ చేయడం జరుగుతుందని, ఇట్టి అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగ పరచుకోవాలని గ్రామ ప్రజల కు, మండల తహసీల్దార్, ఎమ్ పి డీ ఓ, పోలీస్ హౌస్ అధికారులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్ణయం తీసున్నట్లు స్థానిక తహసీల్దార్ తెలిపారు.

## వేణుగోపాలస్వామి క్షేత్రము లో ఘనంగా గోపూజ

హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:

హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి క్షేత్రము లో గోపూజను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు.శుక్రవారం స్వామివారికి ప్రాతఃకాలపూజ, నిత్యఅర్చనల అనంతరం గోపూజ మహోత్సవం అర్చకులు శాస్త్రోక్తంగా జరిపారు. ఈ పూజల్లో దాతలు చొంటి పద్మశ్రీ ,మంచాల శ్రీధర్ ,మాదాడి శ్రీధర్ రెడ్డి,గండి సృజన్‌గౌడ్, యరగాని రమేష్ లు ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి భక్తులకు స్వామివారి దర్శనం, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్ , ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, మేరీగ కవిత,వేముల నరసింహారావు, కోల కృష్ణప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయఅర్చకులు హరీష్ కుమారాచార్యులు, ఈవో ఎంపీ లక్ష్మణరావు, యరగాని గోపాలం. బెల్లంకొండ శ్రీనివాస్. అనసూర్యమ్మ, నక్కుబాయి ^మ్మ,పద్మ ,లక్ష్మీ,కన్నమ్మ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గమ్మ జాతర

హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:

మండలంలోని కరక్కా యల గూడెం లో కనకదుర్గమ్మ జాత ^రను శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. జాతర సందర్భంగా గ్రామస్తులు తమ ట్రాక్టర్ లను రంగురంగుల ప్రభలతో అలం కరించి బ్యాండ్లు , కోలాట ప్రదర్శనల నడుమ దేవా



లయానికి చేరుకున్నారు . మహిళా భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి స్వామి వారికి ప్రసాదాలు నైవేద్యంగా సమర్పించారు.జాతరకు పెద్దసంఖ్యలో భక్తులు తరలిరావడంతో గ్రామంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధి దొంగరి వెంకటేశ్వర్లు ,తాజామాజీ ఎంపీటీసీ మచ్చ వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్‌వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగరి సత్యనారాయణ, అంకతి ప్రభాకర్, బత్తిని మాధవరావు ,వీరయ్య, అంకతి శ్రీనివాస్ ,అంకతి పుల్లయ్య ,చింతకుంట్ల వీరబాబు, మల్లెపల్లి మహేషు, వెంకయ్య , పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు .

## మిర్యాలగూడ వార్త

## జ్యోతి హాస్పిటల్‌లో..అరుదైన ప్రసవం..తల్లి బిడ్డ క్షేమం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



అరు నెలల గర్భిణి ప్రసవించడం, ఆరోగ్యశ్రీలో 69 రోజుల వైద్యం పొంది తల్లి బిడ్డ క్షేమంగా ఉన్న అరుదైన ఘటన శుక్రవారం పట్టణంలోని జ్యోతి హాస్పిటల్‌లో చోటు చేసుకుంది. జ్యోతిహాస్పిటల్ వైద్యులు డాక్టర్ జీవనజ్యోతి,అమూల్య, రమేష్, గోపాలరావులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ మండలంలోని చిన్న సూరారం గ్రామానికి చెందిన ఎర్రఅశోక్-రమ్య దంపతులకు రెండవ సంతానం..మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతి హాస్పిటల్‌లో వైద్యం చేసుకుంటున్నారని, అరు నెలగర్భిణి అయిన రమ్య పురిటి నొప్పులు రావడంతో డిసెంబర్ 14న సాధారణ ప్రసవంతో ఆడపిల్ల పుట్టిందన్నారు. పుట్టిన శిశువుకు అన్ని అవయవాలు ఉన్నప్పటికీ, వాటిలో ఎలాంటి స్పందన లేకపోవడంతో 69 రోజులు ఆసుపత్రిలోఉంచి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.1.40 లక్షలు మంజూరయ్యాని, వాటితో వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. జన్మనించి శిశువు850 గ్రాములు మాత్రమే ఉందని మా ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో అధునిక వైద్య పరికరాలతో మెరుగైన వైద్య సేవలు అందించి బిడ్డ బరువు1.40 కిలోల పెంచడంతో పాటు ఫీడింగ్ తీసుకుంటూ అన్ని అవయవాలు పనిచేస్తున్నాయన్నారు. బిడ్డ తల్లి గర్భంలో 37 నుండి 40 వారాలు పూర్తిగాఉండాలని, అలా కాకుండా 28 వారాలు మాత్రమే నిండిన శిశువు బ్రతకడం అరుదైన ఘటన అన్నారు. ఆసుపత్రిలో ఇప్పటి వరకు75మంది సరైన సమయంలో జన్మించక తక్కువ బరువుతో పెంచామన్నారు. రమ్య దంపతులకు శిశువు ఆరోగ్యం కుదుటపడినంత వరకు ఆసుపత్రి వారే భోజనం వసతితో సహా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. పేదలు ఆరోగ్యశ్రీ పథకంలో వైద్య సేవలు ఉచితంగాపొందాలని ఆరోగ్యశ్రీ ఇంచార్జి బషీర్ తెలిపారు.

## జిల్లా జెడిప రమేష్‌కు పలువురి అభినందనలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా పశు వైద్య, పశు సంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులుగా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన జీవి రమేష్‌కు టిఎన్‌జివిఏ నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అజీముద్దీన్, జానీపాషాలుస్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవి రమేష్ నాగర్‌కర్నూల్ జిల్లాలోడిప్యూటీ డైరెక్టర్‌గా విధులు నిర్వహించి పదోన్నతిపై నల్లగొండ జిల్లాకు బదిలీ అయినందున వారికి శుభాకాంక్షలు తెలిపి పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ యూనియన్ పరంగా తాము అన్ని విధాల విధి నిర్వహణలో సహకరిస్తామన్నారు. వారి వెంట సుజాత, నాగరాజులున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన విధంగా ప్రజలకిచ్చిన హామీలన్నీ ప్రజా ప్రభుత్వం అమలు చేయాలని బిసి హక్కుల సాధన సమితిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణపరిధిలో నిర్వహించిన బిసి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ సంవత్స రానికి రూ.3 లక్షల్లోపు ఆదాయం ఉన్న బిసిలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కోరారు. నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ప్రత్యేక విద్య రుణాలు అందించాలని కోరారు. వచ్చే బడ్జెట్‌లో బిసి సంక్షేమం కోసం రూ.లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. బిసిలకు ఎస్సీ, ఎస్టీ మాదిరిగా సబ్ ప్లాన్ స్కీం వర్తింపజేసి జ్యోతిరావుపూలే పేరు మీదుగా ఆర్థిక సహాయం ప్రకటించాలన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లో బిసి భవన్‌లను ఏరా ్పటు చేయా లని కోరారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌తోపాటు ప్రతి



మండలంలో ఒక గురుకుల పాఠశాల, జిల్లాకో డి గ్రీ, బిసి గురుకుల కళాశాల ఏర్పాటు చేయాలని కోరా రు. అన్ని బిసి కులాల వారికి వృత్తులవారీగా రుణాలిచ్చి ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పడాలన్నారు. ఈ సమావేశంలో బిసి సంఘం నాయకులు ధూళిపాలశ్రీనివాస్, చిలకరాజు శ్రీను, కొమర్రాజు వెంకట్, ఇనుకుర్తి వెంకటరమణాచారి, నిబిడాల వీరయ్య, పెరిక భరత్, జడ వెంకన్న, పిల్లుట్ల కనకయ్య, ఉప్పతల శ్రీనివాస్ తదితరులు పా ల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి మాతృభాషపై పట్టు కలిగి ఉండాలి

నేరేడుచర్ల ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి మాతృభాషపై పట్టు కలిగి ఉండాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బట్టు మదులు అన్నారు, శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా దాతలు రావుల స్వరూప్ రూ 5 వేలు పాఠశాల గణిత ఉపాధ్యాయులు కొణతం వెంకట రెడ్డి రూ 3 వేల విలువైన చేతి వ్రాత నోటు పుస్తకాలను 50 మంది విద్యార్థులకు అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు మాతృ భాషలో చక్కగా చదవడం చేతివ్రాతలో నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణ రెడ్డి,



సభ్యులు సరికొప్పుల నాగేశ్వరరావు, చిత్రం విశ్వనాథం, పూర్ణచంద్రరావు తెలుగు భాషోపాధ్యాయులు బి బికోజి , ఎం బాలు ఉపాధ్యాయులు పి వీరబాబు రషీద్ ఖాన్, జానకిరాములు, శౌరి, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నరసింహారావు, మాధవి, జానయ్య, హుశ్శన్, భానుమతి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, పిడి యాదగిరి, లాల్, విజయలక్ష్మి, సరస్వతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం న్యాయ సవరణ చట్టాల నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం న్యాయవాదుల పై పలు ఆంక్షలు విధిస్తూ న్యాయ వాదుల చట్టానికి సవరణలు చేస్తూ రూపొందించ తలపెట్టిన సవరణ బిల్లును బేషరతుగా ఉపసంహరించుకోవాలని పలువురు న్యాయవాదులు డిమాండ్ చేశారు. న్యాయవాదుల చట్ట సవరణ బిల్లుకు వ్యతి రేకంగా కేంద్ర న్యాయవాదుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం హుజూర్ నగర్ లో న్యాయవా దులు తమ విధులను బహిష్క రించి కోర్టు ముందు నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ బిల్లును ఉపసంహరించుకోనట్లయితే దేశవ్యాప్తంగా న్యాయవాదులు తమ హక్కుల పరిరక్షణ కొరకు ఉద్యమించక తప్పదని హెచ్చ రించారు. అంతకుముందు బార్ అసోసియేషన్ తీర్మాన కాపీలను రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్యాం శ్రీ, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్, జూనియర్ సివిల్ జడ్జి



మారుతి ప్రసాద్ లకు అంద జేశారు. నిరసన కార్యక్రమం న్యాయవాదుల విధుల బహి ష్కరణ, నిరసన కార్యక్రమం శనివారం కూడా కొనసాగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, న్యాయ వాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, మీసాల అంజయ్య, దూళిపాళ శ్రీనివా సరావు, కమతం నాగార్జు న, గొట్టే ప్రశాంత్, రమణారెడ్డి, వట్టికూటి అంజయ్య, వెంకటరె డ్డి, పాలేటి శ్రీనివాసరావు, నాగేం దర్ నాయక్, పసుపులేటి వీరు, నాగపాష, చక్రాల వెంకటేశ్వర్లు, శంకర్ నాయక్, శ్రీను నాయక్, సైదా హుస్సేన్, మద్దుల నాగేశ్వ రరావు, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమైక్య పోరాటాలతోనే కార్మిక ప్రయోజనాల పరిరక్షణ

నేరేడుచర్ల ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



సమైక్య పోరాటాలతోనే కార్మిక ప్రయోజనాలకు పరిరక్షణ కలుగుతుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కందగట్ల అనంత ప్రకాష్ అన్నారు, శుక్రవారం రెడ్ బుక్ డే సందర్భంగా నేరేడుచర్ల లోని అరి బండి భవన్ లో నిర్వహించిన సామూహిక అధ్యయనంలో పాల్గొని మాట్లాడుతుకార్మిక వర్గం జరిపే వర్గ పోరాటం పెట్టుబడిదారి వర్గంపై అది సాధించే విజయం మాత్రమే ఒక మానవుడు మరొక మానవుని దోచుకోవడం నుండి విముక్తి చేయగలరని ఆయన అన్నారు కార్మిక వర్గం తన శక్తిని తన ప్రయోజనాలను గుర్తించి సమైక్యంగా వర్గానికి వ్యతిరేకంగా పట్టుదలతో పోరాటం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను సిఐటియు నాయకులు నీలా రామ్మూర్తి సట్టు శ్రీను కొండ లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహామూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## శ్రీస్వయంభు ఆలయంలో ముమ్మరంగా జాతర ఏర్పాట్ల పనులు

మేళ్లచెరువు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం కళ్యాణ మహోత్సవముల, బ్రహ్మోత్సవముల తిరునాళ్ల జాతర ఏర్పాట్ల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. క్యూలైను ్ల, బారికేడ్ల ఏర్పాట్లు, మంచినీటి ట్యాంక్ నిర్మాణములు, సామూహిక మల, మూత్రశాలల నిర్మాణములు, ఎద్దు ల పందెములు, కబడ్డీ పోటీల వేదికలు, బారికేడ్లు, ఆలయ ప్రాంగణమంతా రంగులు, విద్యుత్ లైటింగ్, చలువ పందిళ్లు, భారీ స్థాయిలో వాల్ పోస్టర్లు, కరపత్రా ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయుట, ఇంకా పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

## గ్రామాల అభివృద్ధికి మై హోం అధిక ప్రాధాన్యత

- వైస్ ప్రెసిడెంట్ ఉత్తమ్‌సింగ్

మేళ్లచెరువు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మండలంలోని వేపలమాదారం గ్రామంలో శుక్రవారం మై హోం ఇండస్ట్రీస్ మహా సిమెంట్ ఆధ్వర ్యంలో మెగా ఉచిత వైద్య శిబిరమును నిర్వహించారు. ప్రారంభసభలో మై హోం వైస్ ప్రెసిడెంట్ ఉత్తమ్‌సింగ్ మాట్లాడుతూ పరి శ్రమ చుట్టూ ఉన్న గ్రామాలను అభివృద్ధి చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. 570 మందికి ఉచిత వైద్య పరీక్షలు, ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమ అధికారులు, జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వం రావు, అం ప్పలరాజు, శ్రీనివాస్, నరేష్, రత్నం, హనుమంతరావు, ఖమ్మం ఆరోగ్య హాస్పటల్ వైద్యులు డాక్టర్ భూప తినాయు డు, గౌత ం, విజయ్క ుమార్, శ్రీ నివాస్, సాయికిరణ్, స్థానిక వైద్య సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధు లు, గ్రా మపెద్దలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

మేళ్లచెరువు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# తాగునీటి ఎద్దటి సమస్యలను పరిష్కరించాలి

*.. ఆలేరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*

వేసవిలో తాగునీటి ఎద్దటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల ప్రత్యేక అధికారి గోపాల్ అన్నారు. శుక్రవారం ఆలేరు మండలం లో మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన పం చాయ ఎతీరాజ్ కార్యదర్శిలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా గ్రామాలలో వేసవి నీటి సమస్య లు ఎదురైతే గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా నర్సరీల నిర్వహణ, ఉపాధి కూలీలకు పనులు గుర్తించి పనులు కల్పించాలన్నారు.. ఈ సమావేశంలో ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ , ఎంపీవో అనురాధ,, ఏఈఆర్డబ్ల్యూఎస్ పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు,ఇసి, టిఏలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి అనంతుల నవీన్ రెడ్డి సస్పెండ్

*మోటకొండూర్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి ని జిల్లా పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ్నగగపురం మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ స్థానిక ఎమ్మెల్యే పై పి సి సి పిర్యాదు చేస్తూ నిరాదారమైన ఆరోపనలు చేస్తూ పార్టీని అప్రతిష్ట పాలు చేస్తున్నందున సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు, మహిళా మండల అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూకంటి మధు ,మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమండ్ల శ్రీనివాస్, వంగాల మల్లేష్ గౌడ్,బుగ్గ కొమురయ్య, భూమండ్ల ఇస్తారి, సత్యనారాయణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బ్రిలియంట్ పాఠశాలలో మాతృభాష దినోత్సవ వేడుకలు

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*



మండలంలోని బ్రిలియంట్ స్కూల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు గాంధీ విగ్రహం దగ్గర తెలుగు అక్షరాలతో ప్రదర్శన చేస్తూ, మాతృభాష విలువలను తెలియజేస్తూ నినాదాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పావని కోటేశ్వరి మాట్లాడుతూ మాతృ భాషా వైశిష్టం గురించి సోదాహరణంగా వివరించి విద్యార్థులలో భాషాభిమానం పెంపొందించేలా ప్రసంగించారు.మాతృ భాష గొప్పదనం గురించి మానవ మనుగడకు హేతువు కాగలదని సోదాహరణంగా తనదైన శైలిలో వివరించి విద్యార్థులు మనస్సు ను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఎన్.నారాయణ ఉపాధ్యాయులు యాదగిరి, వైష్ణవి, రజిత, విజయ, మహారాజ్, నాగలక్ష్మి, నాగరాణి, మోనిక, లావణ్య, గౌతమి, అశ్విని, అలివేణి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని విమర్శించే అర్హత లేదు

*బొమ్మలరమారం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించే హక్కు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డికి లేదని మాజీ జెడ్పిటిసి సభ్యులు చీర్ల రాజేశ్వర్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో మాట ్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర ాబాబు నాయుడు గురించి మాట్లాడే నైతిక హక్కు జగదీశ్వర్ రెడ్డికి లేదని స్థాయిని చూసి మాట్లాడాలని అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ బీర్ల

*బొమ్మలరామారం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*



మండలంలోని సోలిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేమురి కృష్ణ గౌడ్ కూతురు వినీషా రవీందర్ గౌడు ల వివాహానికి శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్, మాజీ జెడ్పిటిసి సభ్యులు చిర్ల రాజేశ్వర్ యాదవ్, మాజీ ఎంపిటిసి రామస్వామి, మాజీ సర్పంచ్ రెడ్డి నాయక్, ఉపేందర్ యాదవ్, మొలుగు బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందించాలి

*నేరేడుచర్ల ఫిబ్రవరి 21 ప్రభాత వార్త*

విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందించాలని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ డి సత్యనారాయణఅన్నారు, శుక్రవారం స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో ఫ్యామిలీ బ్లూమ్ స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వారి తల్లిదండ్రుల కు నమస్కరించి పుష్పాలతో పాదాభివందనం చేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు మంచి భవిష్యత్తును తీర్చిదిద్ద గలవని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు గౌరవించడం అనేది మంచి సాంప్రదాయమని పేర్కొన్నారు ఫ్యామిలీ బ్లూమ్ స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం అనేది అత్యున్నతమైన కార్యక్రమం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య డీ.జి.యం సుధాకర్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు ఆర్ ఐ సుజిత డీన్ విజయకృష్ణ, విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయ లుపాల్గొన్నారు.







# భారతీయ పండుగల గొప్పదనం పుస్తకావిష్కరణ

## -ఆవిష్కరించిన గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదగిరిగుట్టకు చెందిన సనాతనీ మాజీ డీఎస్పీ నళిని ఆచార్య రచించిన భారతీయ పండుగల గొప్పదనం అనే పుస్తకాన్ని శుక్రవారం హైద్రాబాద్ కేంద్రంలో గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత్రి మాట్లాడుతూ .. మహర్షి దయానంద సరస్వతి యొక్క 201వ జయంతిని దయానంద దశమి పేరుతో ఫిబ్రవరి 23న జరుపుకుంటామని, ఈ సందర్భంగా ఈ పుస్తకాన్ని మహర్షికి అంకితం చేస్తూ వారికి ఈ అక్షన నివాళి సమర్పించడం జరిగిందని అన్నారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆచార్య వసుధాశాస్త్రి, తెలంగాణ ఆచార్య ప్రతినిధి సభ ఉపాధ్యక్షురాలు అరవిందశర్మ, వైదిక పురోహితులు రాజేశ్వర్‌ఆర్య, నిత్యాగ్నిహోత్రి, రచ్చ శ్రీనివాస్, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ వంగరీ లక్ష్మీనారాయణ, భజన మండలి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అంబర్పేట్‌లో తప్పిపోయిన నలుగురు విద్యార్థుల ఆచూకీ లభ్యం

## -కనిపెట్టిన యాదగిరిగుట్ట పోలీసులు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



గురువారం సాయంత్రం నలుగురు విద్యార్థులు తప్పిపోయారంటూ అంబర్పేట పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కంప్లైంట్ రికార్డు కాగా వీరి ఆచూకీ కోసం పోలీసులు విచారణ ప్రారంభించారు. ఇందులో భాగంగా సిసి కెమెరా ఫుటేజ్ ఆధారంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కి వెళ్లినట్టుగా గుర్తించిన పోలీసులు అక్కడ నుంచి ఈ నలుగురు విద్యార్థులు ఎక్కడికి వెళ్లారు అనే కోణంలో విచారణ చేపట్టగా అందులో భాగంగానే యాదగిరిగుట్ట పోలీసులకు ఆ నలుగురు ఫోటోలు పంపారు. దీంతో యాదగిరిగుట్ట పోలీసులు ఫోటోలు ఆధారంగా వారిని గుర్తించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట సీఐ మాట్లాడుతూ .. మండలం దాతర్పల్లి గ్రామ శివారు లో నాలుగు బాలురు తిరుగుతుండగా యాదగిరిగుట్ట పోలీసులు ఆ నలుగురు పిల్లలను పట్టుకొని పోలీసు స్టేషన్ కి తీసుకొని విచారించగా వారి పేర్లు అజ్మద్ , హర్షవర్ధన్, తేజ్ నాథ్ రెడ్డి,నితేష్ కుమార్‌లుగా తెలియజేశారని, వారు పరి పోవడానికి గల కారణాలను స్కూల్లో టీచర్స్ మందలియడంతో ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పకుండా పారిపోయి వచ్చారని తెలిపారని అన్నారు. సమీప బంధువులకు మరియు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతోపాటు అంబర్పేట్ పోలీసులకు ఆ నలుగురు విద్యార్థులని అప్పగించినట్లు తెలియజేశారు.

# తెలంగాణను ఎడారిగా చేసేందుకు కంకణం కట్టుకున్న కాంగ్రెస్

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

కృష్ణానది నీటిని అక్రమంగా ఆంధ్రకు తరలిస్తున్నా అసమర్ధ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కండ్లున్న కబోదిలా ఉందని రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్ కు వెయ్యి టీఎంసీల నీరు వస్తే అందులో 60 ఆంధ్ర, 40 తెలంగాణ వాడుకోవాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు పదివేల క్యూసెక్కుల నీటిని ఆంధ్రకు దొంగతనంగా తరలించారని అన్నారు. జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిని ఒప్పించి ఆంధ్రకు పోయే నీటిని



ఆపాలన్నారు. ఎస్సారెస్పీ రెండవ దశ ద్వారా ఆరేండ్లు నీళ్లు ఇచ్చామని ప్రస్తుతం నీళ్లు ఇవ్వకపోవడంతో తుంగతుర్తి సూర్యాపేట మునగాల లో పంటలు ఎండిపోతున్నాయన్నారు. కృష్ణ జలాలు ఆంధ్రకు అక్రమ తరలింపును అడ్డుకోవడం తో పాటు రైతుల పంటలకు సకాలంలో నీళ్లు ఇచ్చి పంటలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, మాజీ జెడ్పిటిసి జిడి బిక్షం, ఆత్మకూర్ ఎస్ మండల అధ్యక్షులు తూడి నరసింహారావు తదితరులు ఉన్నారు.

# ఎన్నికల్లో ఆర్ఓలదే కీలకపాత్రదనపు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

పంచాయతీ ఎన్నికలలో సిబ్బంది విధులు నిర్వహించేటప్పుడు ఎ ఒక్క అభ్యర్థికి మద్దతు తెలపకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పంచాయతీ ఎన్నికలపై రిటర్నింగ్ అధికారులకి శిక్షణ తరగతులలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలలో ఆర్ ఓ లదే కీలక పాత్ర ఉంటుందని, ప్రతి 3 లేదా 4 పంచాయతీలకి ఒక్క ఆర్ ఓ ఉంటారని, అభ్యర్థుల నుండి నామినేషన్ తీసుకునేటప్పుడు జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. నామినేషన్లు ప్రతిరోజు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే స్వీకరించాలని తెలిపారు. అభ్యర్థులు నామినేషన్ పత్రాలు ఆర్ ఓ కి సమర్పించేటప్పుడు ఆ అభ్యర్థి పోటీ చేసే గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నారా లేదా అని పరిశీలించాలి అలాగే నామినేషన్ పత్రంలో అభ్యర్థి ఓటర్ జాబితాలో క్రమసంఖ్య, బలపర్చిన అభ్యర్థి ఓటర్ జాబితా లో క్రమసంఖ్య, నో ద్యూ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం లాంటివి జతపర్చారో లేదో పరిశీలించుకోవాలి. నామినేషన్ల గడువు పూర్తి అయిన తర్వాత స్క్రుటిని చేసే సమయంలో అన్ని పత్రాలు జాగ్రత్తగా పరిశీలించి నిర్ధారణ చేసుకోవాలని ఎన్నికల విధులు నిర్వహించేటప్పుడు చిన్న తప్పు జరిగిన ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చర్యలు ఉంటాయి కాబట్టి జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. పోటీ చేసే అభ్యర్థులు నిర్ధారణ అయిన తర్వాత నామినేషన్ పత్రాలలో అభ్యర్థులు రాసిన పేర్లను తెలుగు వర్ణమాల ప్రకారం పరిశీలించి వారికి గుర్తులు కేటాయించాలని తెలిపారు. ఆర్ ఓ లు పోలింగ్ రోజు ఎలాంటి తప్పులు జరగకుండా పిఓ, ఎపిఒ లకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. పంచాయతీ ఎన్నికలు ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు జరుగుతాయని తదుపరి 2:00 గంటల నుండి మొదట వార్డుల ఓట్లు లెక్కింపు ప్రారంభించాలని తర్వాత సర్పంచ్ ఓట్లు లెక్కించాలని అన్నారు. తదుపరి పి పి టి ద్వారా ఎలక్షన్ ట్రైనర్స్ పంచాయతీ ఎన్నికల విధులపై వివరించారు. ఈ కార్యక్రమం లో డి పి ఓ నారాయణ రెడ్డి, ఎలక్షన్ ట్రైనర్స్ రమేష్, వెంకటేశ్వర్లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎడారిగా మారకముందే రాజపేటకు సాగునీరు అందించాలి

రాజపేట, ఫిబ్రవరి 21

రాజపేట మండలం ఎడారిగా మారకముందే ప్రజలు రైతులు నష్టాలపాలై వలసలు వెళ్లకముందే కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీరు అందించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రాజపేట మండల ముస్లిం సోదరులు కోరారు. శుక్రవారం రాజపేట మసీదులో ఈ సందర్భంగా సామూహిక ప్రార్థనలు చేశారు. అనంతరం మసీదు కార్యదర్శి తయ్యాబలి, సలావుద్దీన్ లు ముస్లిం సోదరులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులు గొర్రెల మేకల పెంపకం దారులు ప్రజలు సాగునీటి కోసం అవస్థలు పడుతున్నారని వివరించారు. కాల్వపల్లి వాగు నుండి వృధాగా నీరు పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మండలానికి సాగునీరు అందించి ఆదుకోవాలని కోరారు.



జీవాలకు కూడా నీరు దొరక్క ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తయ్యాబలి, సలావుద్దీన్, శ్యామ్యాజ్, ఉస్మాన్, అస్బు, జహంగీర్, తాకీర్, కలీం, అహ్మద్, జాంగిర్, రాజపేట మండల పట్టణ మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# మైకులకే పరిమితమైన సీఎం రేవంత్ రెడ్డి మాటలు

రాజాపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవా

ఎమ్మెల్యే అనే పదానికి పూర్తి నిర్వచనం, నిరాడంబర నిస్వార్థపరుడు, ప్రజల కోసమే తన ఐదు పర్యాయాల ఎమ్మెల్యే పదవి తో ప్రజా సేవ చేసిన గుమ్మడి నరసయ్యకు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన అవమానం ప్రజలకు, ప్రజాస్వామ్యానికి జరిగిన అవమానమేనని టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్ లు అన్నారు. శుక్రవారం రాజాపేట లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలు విన్నవించేందుకు ఐదు పర్యాయాలుగా శాసనసభ్యులుగా ఎన్నికైన గుమ్మడి నరసయ్య కు అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం ప్రజాపాలన ధర్మమా అని ప్రజలకు ఇచ్చే గౌరవం ఇదేనా పూర్తిగా ప్రశ్నించారు. ఇక మామూలు ప్రజలకు ఏం గౌరవిస్తారని, ఇది ప్రజా పాలన కాదని, ఈ రాష్ట్రంలో దుర్మార్గ పాలన అవినీతి పాలన గౌరవం లేని పాలన కొనసాగుతుందన్నారు. అన్నదమ్ములకేమో రెడ్ కార్పెట్లు పరుస్తుండగా, శాసనసభ్యునిగా ఎన్నికైన వాళ్లకు గౌరవం లేకుండా అవమానపరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, జిల్లా మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, రాష్ట్ర తాజా మాజీ సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుల గుంటి మధుసూదన్ రెడ్డి, మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్, టిఆర్ఎస్ మండల పార్టీ జనరల్ సెక్రెటరీ సంధిల భాస్కర్ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, రాజపేట పట్టణ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బెడిదె వీరేశం, గజ్జల రాజు, గుర్రం నరసింహులు, చింతల కోటయ్య, చింతల దాసు, కృష్ణ లు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలు

ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

మండలంలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు ముఖ్యమంత్రిగా గుమ్మడి ప్రణీత్ రెడ్డి, కలెక్టర్ గా ఆకునూరి సౌమ్య, ఎమ్మెల్యేగా గుమ్మడి దినేష్ రెడ్డి, ఎంపీపీగా రాచమల్ల భార్గవి, డిఈఓ గా చెరుపల్లి కిరణ్, ఎంఈఓగా కుంచెం బిట్టు, డాక్టర్ గా చేరుపల్లి కీర్తన పోలీసు అధికారిగా ఎలగందుల ధనలక్ష్మి, ప్రధానోపాధ్యాయులుగా బుషిపాక యశ్వంత్, ఉపాధ్యాయులుగా పూజిత, ఆష్నా, రేవతి, అర్చన, సిరి, విక్రమ్, స్రవంతి, మహేష్, రాజన్నలు కలిసి వివిధ హోదాలలో తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ర్దాదాయక రెడ్డి, ఉపాధ్యాయులు చిత్తరంజన్, శ్రీనివాస్, లలిత, సంతోష తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త



# పాడి రైతులను ఆదుకోవాలి

రాజపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవా



ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఇచ్చిన హామీ ప్రకారం రాజపేట మండలానికి సాగునీరు వెంటనే అందించాలని, పాడిపైనే ఆధారపడి జీవిస్తున్న రాజపేట మండల రైతులకు ప్రజలను ఆదుకోవాలని మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూడి వెంకట్రామిరెడ్డి అన్నారు. శుక్రవారం రాజపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల మనిషి 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి సదాసీదా జీవనం గడుపుతున్న గుమ్మడి నరసయ్యకు జరిగిన అవమానం రేవంత్ రెడ్డి అహంకారాని కి నిదర్శనం అన్నారు. ప్రజా సమస్యలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు

# గురుకుల ప్రవేశ పరీక్ష టీజీసెట్ 2025 సర్వం సిద్ధం

రాజాపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో 23వ, ఆదివారం నాడు 5వ, తరగతి గురుకుల పాఠశాలలో ప్రవేశం కొరకు, ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం నిర్వహించే టీజీసెట్ 2025 పరీక్షకు అన్ని పరీక్ష కేంద్రాలు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని చీఫ్ సూపరింటెండెంట్ వేణు ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ లో ఆయా పరీక్ష కేంద్రాల ప్రిన్సిపాల్ ఫోన్ నెంబర్స్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. చిరునామా కొరకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే అట్టి ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయవచ్చన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని హాల్ టికెట్లో ఏమైనా తప్పిదాలు ఉన్నట్లయితే వాటికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలతో హాజరు అయినట్లయితే వాటిని సరి చేస్తారన్నారు . స్థానిక రాజపేట సాంఘిక సంక్షేమ గురుకుల ప్రవేశ పరీక్ష కేంద్రానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి కావడం జరిగిందని, విద్యార్థులందరు కూడా పూర్తి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని చీఫ్ సూపరింటెంట్ వేణు ప్రసాద్ కోరారు.

# పదో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

అడ్డగూడూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం యువజ న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి సందీప్ రెడ్డి తన సొంత డబ్బులతో పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. కష్టంతో కాకుండా ఇష్టపడి విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహంగా నగదు బహుమతి అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, జగదీష్ రెడ్డి, రవి, సమీర్, సోహెల్, బాబు తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ క్రాప్ట్ సర్వే తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఏఈఓ లు

*రాజపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*

వ్యవసాయ శాఖలో ఏఈఓ లకు డిజిటల్ క్రాఫ్ సర్వే అనేక ఇబ్బందులను కొని తెస్తూ ఉద్యోగం భారంగా మారింది. ఒక్కొక్క ఏఈఓ కు 10000 ఎకరాల సర్వే టార్గెట్ ఇవ్వడం సమస్యలు పట్టించుకోకపోవడం పనిలో వేగవంతం చేయాలని అధికారులు చెప్పడం ఏఈఓ లకు ఉద్యోగం శాపంగా మారింది. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు సర్వే కోసం సిగ్నల్ లేని ప్రాంతాలలో ట్యాబ్ లేకుండా సొంత సెల్ ఫోన్లలో సర్వే చేయడం లాంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. కొన్నిచోట్ల దారులు లేకపోవడం నిర్మానుష్యంగా ప్రాంతం ఉండడంతో సెక్యూరిటీ సమస్యను ఎదుర్కొంటున్నారు. సంబంధిత గ్రామ శాఖ కార్యదర్శిని లేదా ఎవరైనా ఉద్యోగిని తోడుగా ఏర్పాటు చేస్తే కొంత మేరకు సర్వేలో ఇబ్బందులు తగ్గుతాయని భావిస్తున్నారు. ఇలా అనేక సమస్యలను ఎదుర్కొంటున్న ఏఈవోల సూచనలు సలహాలు తీసుకోకుండా సర్వేలో ఎదురవుతున్న సమస్యలను పట్టించుకోకుండా అధికారులు వ్యవహరిస్తున్నారు. డిజిటల్ క్రాప్ (డీసీఎస్ )సర్వే లో వ్యవసాయ విస్తరణ అధికారులు ( ఏఈఓ లు) ఎదుర్కొంటున్న సమస్యలు. 1) ఏ ఈ ఓ లు ఫీల్డ్ మీదికి వెళ్లిన తర్వాత ఆప్ సరిగా పనిచేయకపోవడం వలన పంటల నమోదును చేయలేకపోతున్నారు. 2) మహిళ ఏఈవోలు ముఖ్యంగా కొన్ని డి సి ఎస్ లో ఇచ్చిన కొన్ని సర్వే నెంబర్లు నిర్మాణస్య ప్రదేశాలుగా ఉండడం వలన సహాయకులు లేకపోవడం వలన వెళ్లడానికి భయపడుతున్నారు. 3) డిపార్ట్మెంట్ ఇచ్చిన ట్యాబులు అన్నీ కూడా పనిచేయడం లేదు అందువలన ఫోన్లో డిసిఎస్ గంటలకు కొద్ది ఆన్లైన్ చేయడం వలనచేయడం వలన ఫోన్లోచార్జింగ్ లేకపోవడం వలన డి సి ఎస్ సర్వే సరిగా చేయలేకపోతున్నారు. 4) డీసీఎస్ సర్వే కోసం వెళ్లిన ప్రదేశంలో ఫోన్ సిగ్నల్స్ సరిగా రాకపోవడం వలన, ప్రస్తుత పరిస్థితులలో రైతుల నుండి రుణమాఫీ రైతు భరోసా సంబంధించిన ఫోన్ కాల్స్ అధికంగా రావడం వలన ఏఈవోలు సరిగ్గా డిసిఎస్ సర్వే లో పంట నమోదు సరిగ్గా చేయలేకపోతున్నారు. 5) ఏవోలు డిసిఎస్ లో చూపించిన సర్వే నెంబర్లోకి వెళ్లిన తర్వాత రైతుల యొక్క వేసిన పంటను డీసీఎస్ అప్ లో అప్లోడ్ చేయాలి. కాబట్టి సబ్ సర్వే నెంబర్లు గుర్తించడం కష్టంగా ఉంది. ఇలా అనేక సమస్యలను ఏవోలు ఎదుర్కొంటున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి తగు సూచనలు ఇవ్వాల్సి ఉంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్: గొంగడి సునీత మహేందర్ రెడ్డి

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*

మండలంలోని కప్రాయపల్లి గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొంగరి ఎల్లయ్య లలిత దంపతుల కుమార్తె వివాహానికి హాజరైన మాజీ ప్రభుత్వ విప్ గొంగడి సునీత మహేందర్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధువు వధూవరులను శుక్రవారం ఆశీర్వదించారు. అదేవిధంగా డిసిసిబి మాజీ చైర్మన్ గొంగడి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ కూడా వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బిసు చందర్ గౌడ్, జిల్లా నాయకులు కాంభోజు భాను ప్రకాష్, బిసు ధనలక్ష్మి, బిఆర్ఎస్



గ్రామ శాఖ అధ్యక్షుడు కొంగరి మైసయ్య, బిఆర్ఎస్వి జిల్లా కో ఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, యువజన విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నూనెమంతుల విజయ్, రాములు, సీనియర్ జర్నలిస్టులు రేగోటి పాండురంగం, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి నగేష్, కాడిగళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యాలయం ప్రిన్సిపల్ అనుకరణ

*నేరేడుచర్ల ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 5 తరగతిలో ప్రవేశం కొరకు ఈనెల 23న ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు గుడుగుంట్ల పాలెం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కడారి అనుకరణ శుక్రవారం తెలిపారు, గుడుగుంట్ల పాలెం గురుకుల పాఠశాలను ప్రస్తుతం నేరేడుచర్ల మండలం చిల్లేపల్లిలోని వివిఆర్ సిటీ సెంటర్ స్కూల్లో నిర్వహిస్తున్నందున తల్లిదండ్రులు విద్యార్థులు గమనించి ఉదయం 10 గంటల వరకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని 11 గంటల తర్వాత పరీక్షా కేంద్రానికి అనుమతించమని తెలిపారు, విద్యార్థులు సకాలంలో పరీక్షకు హాజరు కావాలని సూచించారు

## రామాపురం పాఠశాలలో సుపరిపాలన దినోత్సవం లో పాల్గొన్న విద్యార్థులు సిబ్బంది

*నేరేడుచర్ల ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని అత్యంత ఘనంగా ఉత్సాహంగా జరుపుకున్నారు, జిల్లా విద్యాశాఖ అధికారిగా జి సౌమ్య, ప్రధానోపాధ్యాయుడిగా రాకేష్, ఉపాధ్యాయులుగా నందిత, మణి, గోపీచంద్ తదితరులు వ్యవహరించారు, విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి ఆకట్టుకున్నారు, ప్రదర్శించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి, అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై అనంతరెడ్డి, ఉపాధ్యాయురాలు మాధురి తదితరులు పాల్గొన్నారు



## కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

*హుజూర్‌నగర్ రూరల్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:*



హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం గ్రామం లోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం లో బ్రహ్మోత్సవాలు వైభవముగా కొనసాగుతున్నాయి. శుక్రవారం గణపతిపూజ, మూల, ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకములు, నిత్యహోమం, నిత్యఅర్చన, విష్ణుసహస్తనామపారాయణ, నీరాజనమంత్రపుష్పం వేదమంత్రాలతో గ్రామ పురోహితులు భాను ప్రకాష్ శర్మ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వితరణగావించారు . ఉత్సవాల సంధర్భంగా గీతాగోవిందం భజన బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కదిర వెంకటరెడ్డి, ముడెం గోపిరెడ్డి , ఉస్తెల బిక్షమారెడ్డి , రెక్కల యలమందరెడ్డి, సారెడ్డి వెంకటరెడ్డి , అన్నెం వెంకటరెడ్డి , బల్పునూరి లింగారెడ్డి, గ్రామస్తులుతదితరులు పాల్గొన్నార

## యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే చర్యలు వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్

*నరసింహుల పేట, ప్రభాతవార్త*

మండలంలోని సంబంధిత డీలర్లు యూరియా కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్కు తరలిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కొంతమంది షాపు నిర్వాహకులు యూరియా కావాలని వస్తే సంబంధిత పురుగుమందులు తీసుకుంటానే యూరియా ఇస్తానని మాట్లాడుతున్నారని ఎవరైనా యూరియా కోసం వచ్చిన రైతులకు ఇబ్బంది పెడితే సంబంధిత డీలర్ల పై జిల్లా అధికారులకు నివేదిక పంపించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.




## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా వంగూరి రమేష్

*మద్దిరాల /ఫిబ్రవరి 21: ప్రభాతవార్త :*



మండల పరిధిలోని చందుపట్ల గ్రామానికి చెందిన వంగూరి రమేష్ ను రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ సభ్యులు గా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ సెంట్రల్ బొగ్గుగనుల శాఖ మంత్రి తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి, పేదల పెన్నిధి తుంగతుర్తి అసెంబ్లీ అభివృధి ప్రదాత మాజీ లీలితి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య, సంకినేని వరుణ్, బొబ్బ భాగ్యరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు చల్ల శ్రీలత రెడ్డి, కాప రవి, సాయిబాబా, కృతజ్ఞలు తెలియజేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సూర్యాపేట 12వార్డు బీజేపీ ప్రసిడెంట్ గా టౌన్ శీది మోర్చా ప్రసిడెంట్ గా జిల్లా శీది మోర్చా ప్రధాన కార్యదర్శిగా మూడు సార్లురాష్టంలో శీది మోర్చా కార్యవర్గ సభ్యులుగా రాష్ట్ర జాయింట్ కన్వీనర్గా రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేసిఇప్పుడు బీజేపీ పార్టీ రాష్ట్ర కాన్సిల్ సభ్యులుగా నియమించడం ఆనందంగా ఉందిని రాష్టంలో కాంగ్రెస్ పార్టీ తీళిళీ పార్టీలు ప్రజలను మోషం చేస్తు దోపిడీ పతకాలు పెట్టి అధికారం లో వచ్చి ప్రజలను మోసం చేస్తున్నాయని వారికి తగిన బుద్ది చెప్పే విధంగా ప్రజలకు నిధులు అదే విదంగా పోరాటం చేస్తు బిజెపి పార్టీని ప్రజలకు చుచుకొని పోయే విధంగా కృషి చేస్తానని అన్నారు

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలు

*.....ఆలేరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*

ఆలేరు పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవి రచయిత డాక్టర్ పోరెడ్డి రంగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇంగ్లీష్ టీచర్ అయినా కూడా మాతృభాష అయిన తెలుగు లో రచనలు చేయటం తనకు ఎంతో సంతృప్తి కలిగిస్తోందని అన్నారు. అనంతరం కళాశాలలో ఆయన రాసిన కవితల ప్రదర్శన ఏర్పాటు చేసి రచయితతో ఆ కవితలను చదివిన విద్యార్థినీ విద్యార్థులు వేసిన ప్రశ్నలకు రంగయ్య సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రాజారామ్, అధ్యాపకుడు శ్రీ నర్సయ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలు

*.....ఆలేరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*

ఆలేరు పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవి రచయిత డాక్టర్ పోరెడ్డి రంగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇంగ్లీష్ టీచర్ అయినా కూడా మాతృభాష అయిన తెలుగు లో రచనలు చేయటం తనకు ఎంతో సంతృప్తి కలిగిస్తోందని అన్నారు. అనంతరం కళాశాలలో ఆయన రాసిన కవితల ప్రదర్శన ఏర్పాటు చేసి రచయితతో ఆ కవితలను చదివిన విద్యార్థినీ విద్యార్థులు వేసిన ప్రశ్నలకు రంగయ్య సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రాజారామ్, అధ్యాపకుడు శ్రీ నర్సయ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీలను గెలిపించాలి

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :*

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీలను గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎస్ వి హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2028 లో బీసీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని జోస్యం చెప్పారు. బీసీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి టికెట్ ఇవ్వమని ప్రభుత్వానికి మొరపెట్టుకున్నామని కానీ బీసీలకు అవకాశం ఇవ్వకుండా ఎమ్మెల్సీ స్థానాలలో అగ్రవర్ణ అభ్యర్థులకు టికెట్ ఇచ్చారని మండిపడ్డారు.అసెంబ్లీలో 40 మంది ఎమ్మెల్యేలు అగ్రవర్ణాల వాళ్లు ఉన్నారని, మళ్లీ వారిని గెలిపిస్తే 46 మంది వారే అవుతారని, ఇది పార్టీల మధ్య జరుగుతున్న ఎన్నికలు కావని, కేవలం బీసీ సామాజిక వర్గానికి, రెడ్డి అగ్రవర్ణానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు అని ఉన్నారు. అన్ని పార్టీలు బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు. పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం పూర్తిగా రెడ్డి



వర్గానికి చెందిన సంఘం అని స్పష్టం చేశారు. బీసీ వర్గాలలో ఉద్యమం మొదలైందని, బీసీలు అణిచివేతకు గురికాకుండా అంచలంచెలుగా ఎదగాలని అన్నారు. ఇప్పటికైనా బీసీలు కలిసికట్టుగా బీసీల అభివృద్ధి కోసం కంకణబద్ధులై పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహ స్వామి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సబన్ కర్ వెంకటేశం, వివిధ మండలాల అధ్యక్షులు అశోక్ చారి, యాదగిరి, రాములు, శ్రీరాములు, పత్తి పల్లి రాజు, పల్లె రాజాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

*భువనగిరి ,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*

వరంగల్, ఖమ్మం , నల్గొండ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలకు రెండవ విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఓ.పీ.ఓల ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి అదనపు కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. దీనిని దృష్టిలో పెట్టుకుని



ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్ డి ఓ కృష్ణా రెడ్డి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, పీ.ఓలు, ఏ.పీ.ఓలు, ఓ.పీ.ఓలు, ఎలక్షన్ సిబ్బంది శ్రీకాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం పరిశీలన

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*

ఈనెల 28న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని శుక్రవారం తాసిల్దార్ రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో




46 మంది ఉపాధ్యాయులకు ఓటు హక్కు కలిగి ఉన్నట్లు తెలిపారు. ఇందుకోసం పోలింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. ఆయన వెంట ఎంపీడీవో రాముడు నాయ,క్ సూపరిండెంట్ లోకేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## త్రాగునీటి సమస్యలపై పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*



మండల పరిషత్ కారా ్యలయంలో పంచాయతీ కార్య దరు ్శలతో సమీక్ష సమావేశం ఎంపీడీవో రాములు నాయక్ శుక్రవాం ం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ం ాానున్న వేసవికాలం దృష్టిలో ఉంచు కొని త్రాగునీటి కి ఇబ్బందులు లేకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని, బోర్ వెల్స్ చేతి పంపులు, మోటార్స్ సింగల్ ఫేస్ మోటార్స్ ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే రిపేరు చేసి అందుబాటులోకి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి ఎం పి ఓ లోకేశ్వర్ రెడ్డి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మెహర్ సాయి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా దొంతరబోయిన నవ్య భాస్కర్

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*

మండల కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలుగా దొంతరబోయిన నవ్య భాస్కర్ ను రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ చేతుల మీదుగా నియామక పత్రాన్ని




శుక్రవారం అందజేశారు.ఈ నియామకానికి సహకరించిన ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి,ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు , జిల్లా అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం బలోపేతం కోసం కృషి చేస్తానని, స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు మహిళా విభాగం తరఫున కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, మార్కెట్ డైరెక్టర్ పాశం వినోద తదితరులు పాల్గొన్నారు.

## కటిక పేదరికంలో వికసించిన విద్యా కుసుమం

**పాల శ్రీనివాస్ అలియాస్ అలెగ్జాండర్ కు డాక్టరేట్.**

*గుండాల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



కటిక పేదరికంలో పుట్టి కుటుంబ సమస్యలను అధిగమిస్తూ ఉన్నత విద్యను అభ్యసించడానికి అంది వచ్చిన అవకాశాలను సది ్వనియోగం చేసుకున్న ఒక డాక్టరేట్ పూర్తి చేసుకున్న వ్యక్తి యదార్థ గాథఇది . యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వంగాల గ్రామంలో ఓ నిరుపేద సామాన్య పేద కుటుంబంలో పాల శ్రీనివాస్ అలియాస్ అలెగ్జాండర్ జన్మించారు .తండ్రి పాల అబ్బులు చిన్నతనం నుంచే చేసే రెక్కల కష్టాన్ని నమ్ముకుని కుటుంబ భారాన్ని నెట్టుకొస్తున్నారు. తండ్రి రెక్కల కష్టాన్ని కల్లారా చూసిన శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటూనే ఉన్నత విద్యను చదవాలనే ఏకైక లక్ష్యంతో పట్టు వదలని విక్రమార్కుల ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకున్నారు ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు దక్కాలనే కఠోర శ్రమ నడుమ పీహెచ్డీ వైపు అడుగులు వేశారు . మారుమూల గ్రామం వంగాల లో పాఠశాల లేకపోవడం తో సమీప గ్రామమైన అయిన తురకల షాపురం కి వెళ్లి ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఉన్నత విద్య కోసం మోత్కూర్ లో, గురుకుల పాఠశాల రాజపేట లో ఇంటర్మీడియట్ చేసి పై చదువుల కోసం గవర్నమెంట్ సిటీ కాలేజీలో డిగ్రీ పూర్తి చేశారు. ఒకవైపు తెలంగాణ ఉద్యమం, మరొకవైపు ఆత్మగౌరవ ఉద్యమాలలో కీలకంగా పనిచేస్తూనే పట్టు వదలని విక్రమార్కుల్లాగా విద్యను మధ్యలో వదలకుండా ఉస్మానియా యూనివర్సిటీ ఎంట్రన్స్ రాసి ఎం. ఏ ఇంగ్లీషులో పూర్తి చేసి పిహెచ్ డి . ఉస్మానియా యూనివర్సిటీలో చేరారు .తెలంగాణ కోసం అనేక కేసులు ఉన్నా ,వాటికి బెదరకుండా అనుకున్న లక్ష్యాన్ని అందిపుచ్చుకోవాలని లక్ష్యంతో ప్రొఫెసర్.సి. మురళీకృష్ణ పర్యవేక్షణలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీషులో పరిశోధక విద్యార్థిగా జాయిన్ అయి తృతీయస్థాయిలో అభ్యాసకులకు ఇంగ్లీష్ కమ్యూనికేషన్ నైపుణ్యాలను బలోపేతం చేయడానికి డిజిటల్ వనరులను ఉపయోగించడం) అనే అంశం పైన విజయవంతంగా పరిశోధన పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అవార్డు ను అందుకున్నారు. రికార్డ్ డొక్కాడని పేద కుటుంబంలో జన్మించిన శ్రీనివాస్ అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్విని చేసుకుంటూ జన్మనిచ్చిన కుగ్రామానికే వన్నె తెచ్చేలా అనుకున్న లక్ష్యాన్ని చేదించడం పట్ల స్థానికులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## నియామక పత్రం అందుకుంటున్న బచ్చలకూరి సుగుణ

*నేరేడుచర్ల ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



నేరేడుచర్ల పట్టణ కాంగ్రెస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలుగా బచ్చలకూరిసుగుణనియమితులయ్యారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి నియామక ఉత్తర్వులను అందజేశారు,ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి మహిళలను చైతన్యవరచి పార్టీ సూచనలతో ముందుకెళ్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అనురాధ నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మునిసిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ అలక సరిత సైదిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

*మఠంపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*

ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని మఠంపల్లి ఎస్సై పి బాబు అన్నారు శుక్రవారం మండలంలోని చెన్నై పాలెం కు చెందిన భూక్య లక్ష్మణ్ ట్రాక్టర్ లో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా మఠంపల్లి వద్ద పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ, మైనింగ్ అధికారుల అనుమతులతో ఇసుక రవాణా చేయాలని అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు

## సెంట్రింగ్ దొంగ ను పట్టుకున్న :ఎస్సై బుగ్గ శ్రీశైలం


*బొమ్మలరామారం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :*




సెంట్రింగ్ బాక్సులను దొంగతనం చేసిన వ్యక్తిని ఆకస్మిక తనిఖీల్లో చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై బుగ్గ శ్రీశైలం శుక్రవారం పోలీసు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామానికి చెందిన కొమ్ము నాగేష్ సెంట్రింగ్ బాక్సులు వ్యాపారం చేస్తుంటాడు ఈనెల 18 తారీకున రాత్రి సమయంలో దొంగతనం జరగగా 19 తారీఖున రోజున ఫిర్యాదు చేశాడు అతని ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపట్టిన ఎస్సై శుక్రవారం సహజ తనిఖీల్లో భాగంగా పొంతన లేని సమాధానం చెప్తున్న వ్యక్తిని పోలీస్ స్టేషన్ తీసుకొచ్చి విచారించగా నాగినేనిపల్లిలో 43 సెంట్రింగ్ బాక్సులను దొంగలించి దాచిపెట్టి అమ్మడానికి వెళ్తున్న సమయంలో పోలీసులు పట్టుకున్నారు అతని దగ్గర నుండి ఒక డ్యాక్ బైక్ హోండా డ్యాక్ బైక్ పట్టుకున్నారు చాకచక్యంగా వ్యవహరించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రాజు సందీప్ ఎస్ ఐ అభినందించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జోజు రైటర్ నాగార్జున పాలుగొన్నారు

# పడమటి సోమారం జాతరకు సర్వం సిద్ధం

ప్రభాతవార్త బీబీనగర్





బ్రహ్మోత్సవాలు హిందూ దేవాలయాల్లో జరిగే అమిత ప్రాముఖ్యమైన ఉత్సవాలు"... తెలంగాణలో జరిగే జాతరల్లో పడమటి సోమారం శ్రీ లింగ బసవేశ్వర స్వామి జాతర ఒకటి. ఆలయంలో నేటి నుండి ప్రారంభమై మూడు రోజులపాటు జరిగే జాతరకు ఏర్పాట్లు పూర్తి చేసుకుని సర్వం సిద్ధమైనది. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా ఒడిశా, మహారాష్ట్ర, కర్ణాటక చత్తీస్ గడ్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు చేరువలో గల యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రానికి అతి చేరువలో గల పడమటి సోమారం గ్రామంలో వెలసిన అతి పురాతనమైన శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయం. గిరిజన భక్తులతో పాటు, అన్ని మతాల, కులాల భక్తుల ఆరాధ్య దైవముగా విరాజిల్లుతూ, భక్తుల కోరికలను తీర్చే దైవముగా కోరినదే తడవుగా భక్తులకు దీర్ఘకాలిక వ్యాధులతో పాటు, సిరి సంపదలు, సంతానమును అనుగ్రహించే దైవముగా శ్రీ లింగ బసవేశ్వర స్వామి భక్తులచే కొనియాడుతున్నారు. శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయం లో ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నారు. 1973 నుండి దేవాదాయశాఖ ఆధీనంలోకి వచ్చిన పిదప దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇటీవలనే దేవాదాయ ధర్మాదాయ శాఖ, భక్తుల విరాళాలతో ఆలయాన్ని పునర్నిర్మాణం చేశారు. నేటి నుండి 24వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయి. 22న గణపతి పూజ, అంకురార్పణ, అఖండ దీపారాధన, స్వామి వారికి అభిషేకం, స్వామివారి ఊరేగింపు, ఎదుర్కొళ్ళు, రాత్రి స్వామి వారి కళ్యాణ మహోత్సవం. 23న అగ్నిగుండల మహోత్సవం. 24న స్వామి వారి రథోత్సవం, చక్రవరి, అమృత స్నానం నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ సంధిగారి బస్వయ్య, ఆలయ ఈవో నరేందర్ రెడ్డి లు తెలిపారు. దేవాదాయ శాఖ అధికారులతో పాటు అన్ని శాఖల అధికారులు ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష జరుపుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని వసతులు కల్పించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటు లో నిమగ్నమైనది.



## అధికారులను తప్పుదారి పట్టించిన వ్యక్తులపై క్రిమినల్ చర్యలు

### సమగ్ర విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్


భువనగిరి ,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:



అధికారులను తప్పుదారి పట్టించి అక్రమంగా పట్టా మార్పిడి చేసుకున్న వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు భువనగిరి ఆర్డీవోకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.గుండాల మండల కేంద్రంలో ని గ్రామం పరిధిలోని సర్వే నెంబర్. 177/1 ,177/2 లో విస్తీర్ణం ఎ. 09.17 గుంటల భూమి ఒరిజినల్ పట్టాదారుడైన కీ. శ. యూసుపుద్దీన్ తండ్రి వలీ మహ్మద్ పేరున ఉన్న భూమిని వారసులకు తెలియకుండా నల్లగొండ నివాసి అయిన సయ్యద్ ఇబ్రాహీం అనే వ్యక్తి ఆధార కార్డులో పేరు, తండ్రి పేరు మార్పింగ్ చేసుకొని గుండాల గ్రామస్తులయిన మాదరబోయిన నర్సింహా తండ్రి రాంమల్లు, మంద మహేశ్వరి భర్త నరసింహుల పేర అక్రమంగా అమ్మకం చేసుకున్నట్లు వచ్చిన ఆరోపణలపై జిల్లా కలెక్టరు సమగ్ర విచారణకు ఆదేశించారు.అధికారులను తప్పుదారి పట్టించిన సంబంధిత వ్యక్తులయిన సయ్యద్ ఇబ్రాహీం ,మాదరబోయిన నర్సింహా ,మంద మహేశ్వరి ల పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, ఈ సంఘటనకు బాధ్యులైన గుండాల తహశీల్దారు కార్యాలయం లో పని చేసే ధరణి ఆపరేటరు ఎన్. రాజు ను విధుల నుండి తొలగించాలని కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఒరిజినల్ పట్టాదారు అయిన యూసుపుద్దీన్ పేరును యథాతథంగా తిరిగి ధరణిలో చేర్పించడం జరిగిందని,ఇందుకు బాధ్యులైన ఇతర అధికారులపై చర్యలకుతీసుకోవాలని,సంఘటనలో పూర్తి స్థాయి విచారణ చేసి నివేదిక ఇవ్వవలసినదిగా భువనగిరి ఆర్డీవోకు జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు..

## గురుకుల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



2024-25 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశాలకు ఈనెల 23న నిర్వహించే పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లుసాంఘీక సంక్షేమ బాలుర గురుకుల ప్రిన్సిపల్ ఐ.కృష్ణనాయక్ తెలిపారు. 472 మది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు కేటాయించబడ్డారని తెలిపారు. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, గంట ముందుగావిద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఇస్తారని తెలిపారు. విద్యార్థులు హాల్టికెట్, పరీక్షా ప్యాడ్, బాల్ పాయింట్ పెన్ తప్పని సరిగాతెచ్చుకోవాలని, పరీక్ష ఓఎంఆర్ షీట్ విధానంలో జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఏర్పాట్లు చేసినట్లుతెలిపారు.

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ప్రభాతవార్త,



నడిగూడెం(సూర్యాపేట) జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెజస్ నందలాల్ పవర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్, యస్పి సన్ ప్రీత్ సింగ్ తో కలిసి పాల్గొన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ జారీ, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు, వెబ్ కాస్టింగ్, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు 23 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిబ్బందిని నియమించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను నేరుగా నల్గొండ తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు.ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న యస్పి సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి వేణు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పెద్దగట్టు జాతర

### అభినందనలు తెలిపిన ఎస్పి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



దురాజుపల్లి పెద్దగట్టు శ్రీ.లింగమంతుల స్వామివారి జాతర ప్రశాంతంగా ముగిసింది అని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపినారు. జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగలేదు, ఎలాంటి అవాంచనీయ సంఘటులు, నేరాలు, ప్రమాదాలు జరగకుండా కృషి చేశాం అన్నారు. జాతరలో జిల్లా పోలీసు సిబ్బంది ముందస్తు ప్రణాలికతో పని చేశారు అని అభినందించారు. సూర్యాపేట సబ్ డివిజన్ డి.ఎస్.పి రవి, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, స్థానిక ఎస్సై మహేశ్వర్ ప్రణాళిక ప్రకారం పని చేశారు అని అన్నారు. జిల్లా పోలీసు శాఖకు, జిల్లా యంత్రాంగానికి సహకరించిన భక్తులకు, ప్రజలకు, అధికారులకు, మీడియా ప్రతినిధులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపినారు. ఇలాంటి అతి పెద్ద జాతరకు పోలీసు బందోబస్తు చాల ముఖ్యం అని గారు తెలిపినారు. ఈ ప్రతిష్టాత్మకమైన జాతర నందు ప్రభుత్వం, పోలీసు ఉన్నతాదికారుల సూచనల ప్రకారం 2000 మంది పోలీసు సిబ్బందిచే మూడు విడతలుగా 24 గంటలు, ఐదు రోజుల పాటు బారి బందోబస్తు నిర్వహించడం జరిగింది అని అన్నారు. పోలీసు శాఖ ముందస్తు చర్యలు, ప్రత్యేక ప్రణాళికతో జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు, నేరాలు, ప్రమాదాలు జరగలేదు అని ఎస్పీ గారు తెలిపినారు. మఫ్టీ టీమ్స్, క్రైమ్ టీమ్స్, టెక్నికల్ టీమ్స్, కమ్యూనికేషన్ విభాగం, షిటీమ్స్, స్పెషల్ పార్టీలు, డాగ్ స్క్వాడ్స్, బాంబ్ స్క్వాడ్స్ ప్రోటోకాల్ ప్రకారం ఈ భందోబస్త్ నందు విధులు నిర్వర్తించినారు. జాతర ప్రదేశంలో పోలీస్ కంట్రోల్ రూమ్ తో పాటు పోలీసు హెల్ప్ లైన్ సెంటర్స్ ఏర్పాటు చేసి భక్తులకు సేవలు అందించాం అన్నారు.జాతర ముగిసినందున జాతీయ రహదారి 65 పై వాహనాలు ఎదావిదిగా వెళ్తాయి, మళ్లింపులు అన్ని పునరుద్దరించడం జరిగినది అన్నారు. వాహనదారులు వేగంగా వెళ్లకుండా నిదానంగా వెళ్ళాలని కోరారు.

## కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:

హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం గ్రామం లోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం లో బ్రహ్మోత్సవాలు వైభవముగా కొనసాగుతున్నాయి. శుక్రవారం గణపతిపూజ, మూల,ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకములు,నిత్యహోమం, నిత్యఅర్చన, విష్ణుసహస్రనామపారాయణ, నీరాజనమంత్రపుష్పం వేదమంత్రాలతో గ్రామ పురోహితులు భాను ప్రకాష్ శర్మ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వితరణగావించారు . ఉత్సవాల సందర్భంగా గీతాగోవిందం భజన బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కదిర వెంకటరెడ్డి, ముడెం గోపిరెడ్డి ,ఉస్సెల బిక్షమారెడ్డి , రెక్కల యలమందరెడ్డి, సారెడ్డి వెంకటరెడ్డి , అన్నెం వెంకటరెడ్డి ,బల్లునూరి లింగారెడ్డి, గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు .